18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 07 నవంబర్ 2024 | పేజీలు 12

## వైసిపిలో మరోసారి బయటపడ్డ
# వర్గపోరు



### పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి శంకర నారాయణ వర్గం గైర్హాజరు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** వైఎస్సార్‌సిపి పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి శంకర్‌నారాయణ వర్గం గైర్హాజరు కావడం మండల వ్యాప్తంగా చర్చనీయంశంగా మారడంతో పాటు, మరోసారి వర్గపోరు బయట పడింది. వైఎస్సార్‌సిపి నూతన కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న సీనియర్ వైసిపి నాయకులు, అధికంగా ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడం విశేషం. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న శంకర్‌నారాయణను కాదని, కళ్యాణదుర్గంలో ఎమ్మెల్యేగా ఉన్న ఉషశ్రీచరణ్‌కు వైకాపా అధిష్టానం కేటాయించడం జరిగింది. దీంతో మండల వ్యాప్తంగా మంచి పట్టు ఉన్న

మిగతా 3లో

రాష్ట్ర ప్రభుత్వం మద్యంపై తీసుకున్న నిర్ణయాలు ఎక్సైజ్ శాఖ అవినీతికి ప్రాణం పోసినట్లయింది. నెలవారి ఫిక్స్డ్ అమౌంట్ రూపంలో అవినీతి సొమ్ముకు ధర నిర్ణయించి వసూళ్లకు రంగం సిద్ధం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఇటీవల ముగ్గురు వ్యక్తులు బెల్ట్ షాప్ అమ్ముతున్నారని పట్టుకొచ్చి, కేసులు నమోదు చేయడమే కాకుండా వారి నుంచి డబ్బులు భారీగా వసూలు చేసినట్లు అందులో ఓ బాధితులు సామాజిక మద్యంలో ఆరోపించడం తీవ్ర సంచలనం రేకెత్తించింది.



# మ(ద్యం)ద్యే మార్గం



### ఎక్సైజ్ శాఖలో మామూళ్లకు పచ్చ జెండా

- నెలవారి వసూళ్లకు రంగం సిద్ధం
- ఇప్పటికే బెల్టు మాటున వసూళ్ల పర్వం
- సహకరించకపోతే కేసుల నమోదుకు సన్నద్ధం

**ధర్మవరం మేజర్ న్యూస్:** జిల్లాలో దాదాపు 83 మద్యం షాపులు ఉండగా ఒక్కొక్క షాపు నుంచి 3 నుంచి 5 బెల్ట్ షాపుల నిర్వహణకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. తద్వారా ఒక్కో మద్యం షాపు నుంచి రూ.15 నుంచి 20 వేల రూపాయల వరకు వసూళ్లకు రంగం సిద్ధం కాగా ఒక్కో పెట్ షాప్ నుంచి రూ.4000 నుంచి రూ.5 వేల వరకు అక్రమార్గంలో ఎక్సైజ్ శాఖ వసూళ్ల పర్వానికి దిగినట్లు సమాచారం. ఈ లెక్కన ప్రతినెల జిల్లా నుంచి మద్యం షాపుల ద్వారా రూ.13 లక్షల నుంచి రూ.17 లక్షల దాకా, అదేవిధంగా బెల్టు షాపుల ద్వారా అంతే స్థాయిలో పశువుల పర్వానికి తెరలేపినట్లు తెలుస్తోంది.

#### నెలవారీ వస్తువులకు రంగం సిద్ధం..

ప్రభుత్వ పాలసీ ప్రకారం ఎక్సైజ్ శాఖ విధించిన నియమ నిబంధనలు పాటించే పరిస్థితి ఉండదన్నది అందరికీ తెలిసిందే. వీటిని ఆసరాగా తీసుకున్న ఎక్సైజ్ శాఖ అధికారులు సిబ్బంది తమ చేతివాటం ప్రదర్శించేందుకు సన్నద్ధమైనట్లు విశ్వసనీయ సమాచారం.

మిగతా 03



### ప్రభుత్వ కార్యక్రమాలను
## అందిపుచ్చుకోవడంలో మహిళలు ముందుండాలి

**మహిళలు బాగా చదువుకోవాలి.. ఉద్యోగాలు చేసి స్వశక్తితో నిలబడాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

**అనంతపురం మేజర్ న్యూస్ :** మహిళలు బాగా చదువుకోవాలి.. ఉద్యోగాలు చేసి వారి కాళ్ళపై స్వశక్తితో నిలబడాలని, ప్రభుత్వ కార్యక్రమాలను అందిపుచ్చుకోవడంలో వారు ముందుండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పిలుపునిచ్చారు. బుధవారం అనంతపురం రూరల్ పరిధిలోని పంగల్ రోడ్ లో ఉన్న టీటీడీసీ కేంద్రంలో నిర్వహించిన ప్రశాంతి జిల్లా పరస్పర సహాయ సహకార సంఘాల ఫెడరేషన్ లిమిటెడ్ 20వ వార్షిక మహాసభలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాకుండా దేశంలో స్వయం సహాయక సంఘాల మహిళలతో మండల, జిల్లా సమైక్యలు ఏర్పాటు చేయడం, అందులో మహిళా సభ్యుల్ని

మిగతా 2లో



### టీటీడీ బోర్డు పాలకమండలి సభ్యుడిగా
## ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే రాజు

**కుటుంబ సమేతంగా స్వామివారి దర్శనం**

**మడకశిర, మేజర్ న్యూస్ :** కలియుగ వైకుంఠం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో టీటీడీ బోర్డు పాలక మండలి సభ్యులుగా ఎమ్మెల్యే రాజు బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఆకలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం టిటిడి బోర్డు పాలక

మిగతా 3లో

### దొంగ పట్టాలతో
## అవినీతికి పాల్పడిన వారిపై
# ఉక్కుపాదం

దొంగ పట్టాలు వ్యాపారులు.. కబ్జాదారులు తట్టా,బుట్టా సర్దుకోవాలి



- కబ్జాలకు పాల్పడితే కూకటి వేళ్లతో పెకిలించి వేస్తాం
- ప్రజలు దొంగలను కాదు.. సరైన నాయకత్వాన్ని ప్రోత్సహించాలి
- నేటి నుంచి రూ. 6,500 ఇసుక అమ్మితే వారిపై క్రిమినల్ కేసులు పెడతాం
- కదిరిని టూరిజం సర్క్యూట్‌గా, పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి చేస్తాం
- తనకు ఎవరిపై ఎలాంటి కక్షలు లేవు
- రెండేళ్లలోనే అభివృద్ధి ఏమిటో చేసి చూపుతాం
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

02



### ఇసుకను వినియోగదారులకు
## అందుబాటులో ఉంచుతాం..

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లాలో పారదర్శకంగా ఉచిత ఇసుక సరఫరాను పటిష్టంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. నూతన ఉచిత ఇసుక పాలసీ - 2024 ద్వారా సినరేజ్, ఎండిఎఫ్, మెరిట్ చార్జీలు తొలగించి ప్రజలపై ఇసుకభారం తొలగించామన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఉచిత ఇసుక అమలపై డిఎల్ఎస్సి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ. రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా గనులు శాఖ అధికారి పెద్దిరెడ్డి తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక అవసరాలకు ఎద్దుల బండ్లు, ట్రాక్టర్ల ద్వారా ఉచితంగా ఇసుక తీసుకు వెళ్ళవచ్చునన్నారు.ఇసుక బుకింగ్‌ను నమోదు చేయడానికి సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

మిగతా 2లో

## నిర్బంధ శిక్షణతో టీచర్లను శిక్షించవద్దు :ఆపస్

**అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులకు శిక్షణ పేరుతో ఈ టెక్నాలజీ యుగంలో కూడా రెసిడెన్షియల్ శిక్షణ పేరిట వారం రోజులు పాటు భార్యా పిల్లలకు,తల్లిదండ్రులకు దూరం చేసి మానసిక ఆందోళన కు గురిచేసి నిర్బంధన శిక్షణ నిర్వహించి శిక్షించవద్దని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సం ఘం అనంతపురం అధ్యక్షురాలు శ్రీమతి కళ్యాణి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికి టీచర్లు అత్యధిక పని భారం,అనేక యాప్‌ల నిర్వహణ రకరకాల పనులతో తీవ్ర ఒత్తిడికి గురి అవుతూ ఉంటే మరలా స్కూల్ లీడర్ షిప్ ట్రైనింగ్,ఫౌండేషన్‌లో అండ్ న్యూమరస్(ఎఫ్.ఎల్.ఎన్) పేరుతో రెసిడెన్షియల్ ట్రైనింగ్ లను సుదూర ప్రాంతాలలో వారం రోజులు పాటు నిర్వహించడం సరికాదని ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకిస్తున్న ఉన్నతాధికారులు ఏకపక్షంగా ప్రపంచ నిధులు ఆగిపోతాయని సాకులు చెబుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కొనసాగి స్తున్నారని దీనివలన వయసు మీద పడినఉపాధ్యాయులు, అనారోగ్యంతో ఉపాధ్యాయులు,మహిళలు రెసిడెన్షియల్ శిక్షణలో అనేక ఇబ్బందులు పడ్డారని చివరకు ఒక ప్రధానోపాధ్యాయిని కుటుంబం బలి కావలసి వచ్చిందని ఇకనైనా ఉన్నతాధికారులు మేల్కొని ఇలాంటి శిక్షణకు స్వస్తి పలకాలని అవసరమైతే ఆన్లైన్లో నిర్వహించాలని లేదంటే మండల కేంద్రాలలో నిర్వహించాలని ఇలాంటి శిక్షణతో ఉపాధ్యాయులకు శిక్షించడం మానుకోవాలని తెలపడం జరిగింది. ఏలూరు జిల్లా అగిరిపల్లిలో లీడర్షిప్ శిక్షణలో మృతి చెందిన ప్రధానోపాధ్యాయులు రత్నకుమార్ మరణానికి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా శాఖ పక్షాన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం. రత్నకుమార్ మరణానికి ప్రభుత్వము మరియు విద్యాశాఖ ఉన్నతాధికారులు బాధ్యత వహించాలి అని తెలపడం జరిగింది.

## జాతీయ సమైక్యత శిబిరానికి నవ్య శ్రీ ఎంపిక



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఔషధ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ -1 నుండి ఎన్ ఎస్ ఎస్ వాలంట్టర్ భూమా నవ్యశ్రీ ఎంపికయ్యారు. 8 వ తేది నుండి 14వ తేది వరకు జరగబోయే జాతీయ ఇంటిగ్రేషన్ క్యాంప్, హేమచంద్ర నార్త్ గుజరాత్ యూనివర్సిటీ, పటన్ నంది నిర్వహిస్తున్నారు. ఈ క్యాంప్ కి ఎంపికయిన బి. నవ్య శ్రీ ని ఔషధ కళాశాల ప్రిన్సపాల్ జి. సోమ శేఖర్ ఎస్ కె యు యన్ యన్ ఎస్ కోఆర్డినేటర్ ది. మురళీధర్ రావు, యన్ ఎస్ ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ పీ. సత్య సౌమ్య అభినందించారు.

## విత్తన ఉత్పత్తి రైతులకు శిక్షణ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ జిల్లా రిసోర్స్ సెంటర్ మద్దిలేటి ఏడిఏ శైలజ, ఓ శ్రీనివాసులు, శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మండలములోని విత్తన ఉత్పత్తి పథకం కింద వరిసాగు చేస్తున్న రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ మద్దిలేటి మాట్లాడుతూ వాతావరణం పొడిగా ఉన్నందున తగిన సస్యరక్షణ పద్ధతులను పాటిస్తే మంచి ఫలితాలను సాధించవచ్చునని రైతులకు సూచించారు. అలాగే పంటలకు పట్టే చీడపీడల గూర్చి రైతులకు అవగాహన కల్పించారు వరి విత్తన ఉత్పత్తిలో మేలైన ఫలితాలు సాధించాలంటే పంట ససి దశలోనే వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు తీసుకొని పంటు సాగు చేసే రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా సర్వసభ్య సమావేశం

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయం నందు బుధ వారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ వెంకట్ నారాయణ ఆధ్వర్యంలో సాఫీగా సాగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో యోగానంద రెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని అన్ని శాఖలకు చెందిన అధికారులు మండల సర్వసభ్య సమావేశంలో మండల ప్రజాప్రతినిధులు సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ మండలంలోని, గ్రామాల సమస్యలను మండల సర్వసభ్య సమావేశంలో తెలిపిన సమస్యలను పరిష్కరించాలని అధికా రులను ఆదేశించారు. ముఖ్యంగా గ్రామాలలో పరిశుభ్రం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాలలో నీళ్ల ట్యాంకులను శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు. గ్రామాలలో జరుగుతున్న ఉపాధి పనులపై ప్రజలకు ఉపయోగపడేలా పనులను చేయాలన్నారు. గ్రామా సచివాలయాలలో ఉద్యోగులందరూ ప్రజలకు అందుబాటు లో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కురువ రామచంద్ర, డిప్యూటీ తాసిల్దార్ విజయ్ కుమార్ , ఈ ఓఆర్డి దామోదరమ్మ ఏవో సోమశేఖర్ , హౌసింగ్ ఏఈ అనిల్ కుమార్ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాలను అందిపుచ్చుకోవడంలో మహిళలు ముందుండాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

సభ్యులుగా చేయడంలో అనంతపురం జిల్లా ముందుందని, ఇందుకు చాలా గర్వకారణంగా ఉందన్నారు. ఈ సమయంలో మా అమ్మ గుర్తొచ్చిందని, మా అమ్మ మహిళలు ఎప్పుడూ చదువుకోవాలని, ఉద్యోగాలు చేయాలని, చదువు కుంటే గౌరవం వస్తుందని, ఆదాయం వస్తే వారి కాళ్లపై నిలబడతారని, సొంతంగా నిర్ణయం తీసుకునే శక్తి వస్తుందని చెబుతూ ఉండేదని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు సంఘంలో రుణాలు తీసుకుని ప్రతి మహిళ ఎంతో సాధన చేసి సొంత కాళ్లపై నిలుచున్నారని, ప్రతి ఒక్కరూ విభేదాలు పక్కన పెట్టి సంఘముగా ఏర్పాటై రుణాలు తీసుకొని అధికారులతో సమన్వయం చేసుకుని ముందుకు రావాలంటే ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. ప్రశాంతి జిల్లా సమైక్య ఏర్పాటై 20 సంవత్సరాలు పూర్తయింది అంటే గర్వకారణంగా ఉందన్నారు. ఎంతో నిబద్ధత, చిత్తశుద్ధితో పనిచేసి ఈ స్థాయిలో నిలవడం ఎంతో గొప్ప విషయం అని, ఇది ఇలాగే ముందుకెళ్లాలని, ఇందుకు స్వయం సహాయక సంఘాల సభ్యులకు కావాల్సిన సహాయ సహకారాలు అధికారులు అందించాలని ఆదేశిస్తున్నామన్నారు. మహిళలు బాగా చదువుకోవాలని, ఉద్యోగాలు చేయాలని, వారి కాళ్ళపై స్వశక్తితో నిలబడాలన్నారు. మహిళలు బాగుంటే కుటుంబం బాగుంటుందని, తద్వారా



గ్రామం, దేశం బాగుంటుందన్నారు. ప్రభుత్వ పథకాలను అందుకోవాలని, మహిళలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్ల నిర్మాణానికి అవసరమైన రుణాలు ఇవ్వాలని, దీపం -2, ఉపాధి హామీ, ఇతర ప్రభుత్వ పథకాలపై సమావేశాలను జిల్లా, మండల, గ్రామ సమైక్యలలో నిర్వహించి వాటి పట్ల అందరికీ తెలపాలన్నారు. ఇళ్ల నిర్మాణానికోసం స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు అందించడంలో జిల్లా ముందుండాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను ప్రశాంతి జిల్లా సమాఖ్య తరఫున సంఘాల సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, ఐసిడిఎస్ పిడి బిఎన్ శ్రీదేవి, ప్రశాంతి జిల్లా సమైక్య అధ్యక్షురాలు శేకున్ బి, ఉపాధ్యక్షురాలు సుజాత, రెడ్ సంస్థ ప్రతినిధి భానుజా, కార్యదర్శి రాధ, అకౌంటెంట్ ప్రమీలమ్మ, సభ్యులు సుహాసిని, లలిత, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## ఇసుకను వినియోగదారులకు అందుబాటులో ఉంచుతాం..

▸▸ మొదటి పేజీ తరువాయి

సచివాలయం లో డిజిటల్ అసిస్టెంట్ లేదా పంచాయతీ సెక్రెటరీ కి ఇసుక బుకింగ్ రిజిస్ట్రేషన్ కోసం బాధ్యతలు అప్పగించాలని తెలిపారు. ఇసుక బుకింగ్ నమోదు కోసం సంబంధిత మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు, పోలీస్ శాఖ పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడానికి ఒకరోజు ముందు ఇసుక బుకింగ్‌కు వివరాలను వినియోగదారులకు తెలియజేయవలసిన బాధ్య త అధికారులపై ఉన్నదన్నారు. ఇసుక నాణ్యత కోసం లేవనెత్తిన ఫిర్యాదులు, పెండింగ్‌లో ఉన్న గ్రీవెన్స్‌లను పరిష్కరించి వినియోగదారులకి నాణ్యమైన ఇసుకను సరఫరా చేయాలని మైనింగ్ శాఖ అధికారులు అందుకు పూర్తి బాధ్యత వహించాలని పేర్కొన్నారు. నీటి ప్రవాహాలకు అనుకుని ఉన్న గ్రామాల పరిధిలోని వ్యక్తిగత ఉపయోగం లేదా సమూహ పనుల కోసం వినియోగ దారులచే ఇసుకను తీసుకొన వచ్చును. గ్రామ ప్రాంతాల్లో స్థానిక ఉపయోగం కోసం ఇసుక వెలికితీత కోసం ఆన్‌లైన్‌లో లేదా గ్రామ సచివాలయాల్లో వినియోగదారుల ద్వారా సమాచారం అందించబడాలి. ప్రవాహాలకు అనుకుని ఉన్న స్థానిక సంస్థ ప్రాంతాలకు చెందని వినియోగదా రులందరూ డి ఎల్ ఎస్ సి ద్వారా అవసరమైన అన్ని అనుమతులు కలిగి ఉన్న అధీకృత సరఫరా పాయింట్ల (రీచ్‌లు/డి-సిల్టేషన్ పాయింట్లు మొదలైనవి) నుండి ఇసుకను రవాణా చేయాలి. జిల్లాలో కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ,హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, వివిధ శాఖల నుంచి టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని, వారు ఆకస్మిక తనిఖీలు చేస్తారన్నారు. వివరాలు అందించేందుకు, సులభతరం చేయడం కోసం హెల్ప్ డెస్క్ పని చేస్తుందని, అందులో అన్ని రకాల సందేహాలు నివృత్తి చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ భవనాలు, ఇళ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను కేటాయించడం కోసం ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రత్న మాట్లాడుతూ జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా, నిల్వ, బ్లాక్ మార్కెటింగ్ పై రోజువారీగా కేసులు రిజిస్టర్ చేయడం జరుగుతోందన్నారు. ఎన్ఫోర్స్మెంట్ మరింత బలోపేతం చేస్తామన్నారు. మండల స్థాయిలో ఎస్ హెచ్ఓ, తహసీల్దార్ లు సమన్వయంతో పని చేయడం జరుగుతోందని, జిల్లాస్థాయిలో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డయల్ 100, 102కి ఫోన్ చేసి ఎక్కడైనా అక్రమ తవ్వకాలు, రవాణా జరుగు తుంటే ఫిర్యాదులు చేయవచ్చని, ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇసుక డెలివరీ అడ్రస్ పై మానిటర్ చేస్తామన్నారు. రిజిస్ట్రేషన్, బ్యానర్, జీపీఎస్ లేకుండా ఇసుకను రవాణా చేసే వాహనాలను బ్లాక్ లిస్ట్ లో ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో కరుణ సాగర్ రెడ్డి, జల వనరుల శాఖ అధికారి మల్లికార్జునయ్య, ధర్మవరం ఆర్డీవో మహేష్, పర్యావరణ అధికారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దొంగ పట్టాలతో అవినీతికి పాల్పడిన వారిపై ఉక్కుపాదం

**కదిరి, మేజర్‌న్యూస్ :** రాజకీయ పార్టీని అడ్డుపెట్టుకొని,మాజీ ఎమ్మెల్యే అని కదిరిలో రియల్ఎస్టేట్ పేరుతో రాజకీయం ముసుగులో రెవెన్యూ అధికారులతో కలిసి దొంగపట్టాలు, పాసుపుస్తకాలు పాల్పడిన వారిపై ఉక్కుపాదం మోపుతామని, అక్రమ లేఔట్లను వేసి వాటిని ప్రజలకు విక్రయించి మోసం చేస్తున్న వారి ఆగడాలు నియోజకవర్గంలో సాగవని, అలాంటి వాటిని వచ్చే రోజులలో కూకటి వేళ్లతో పెకిలించి వేస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తీవ్రంగా హెచ్చరిచారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో వ్యవస్థలు కుప్ప కూలాయని, కదిరిలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవడం, ప్రైవేటు, ప్రభుత్వ భూములలో వ్యాపారం పేరుతో అక్రమ లేఔట్లు పాల్పడ్డారని, అక్రమ లేఔట్లను వేసిన వారికి తన దృష్టికి తెస్తే వాటిని సక్రమము చేస్తామని ఇప్పటికే సూచించినట్లు తెలిపారు.

రియాల్టర్లు అక్రమాలకు పాల్పడుతున్నారని, ఇక ఆగడాలు సాగవన్నారు. కదిరిలో నాయకులెవరూ లేరని, ప్రజలకు కోసం పనిచేసేవారు లేరన్నారు. అంతా దొంగలు, కేసులలో ఇరుక్కున్న వారేఉన్నా రని, రాజకీయం ముసుగులో కదిరిని లూఠీ చేశాన్నారు. నాయకులను నమ్మవద్దని ప్రజలకుఎమ్మెల్యే సూచించారు. 2018 సంవత్సరంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా కదిరి రూరల్ మండలంలోని సున్నపుగుట్టతండా వద్ద సర్వే నెంబర్లు 470,47,462లలో మొత్తం 70 మందికి పట్టాలిస్తే అందులో కదిరి, సున్నపుగుట్టతండాలకు చెందిన వారు 27 మంది ఉన్నారని, మిగిలిన 43 పట్టాలు ఇతర మండలాలకు చెందిన వారని, అప్పటి అసైన్‌మెంట్ కమిటిచైర్మన్ మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా ఉన్నారన్నారన్నారు. పట్టాలిస్తే సున్నపుగుట్టతండా వాసులకు, కదిరి వాసులకు ఇవ్వాలని, రెవెన్యూ అధికారులను అడ్డుపెట్టుకొని దొంగలకు పట్టాలిచ్చారని, వీటిపై ఉక్కుపాదం మోపుతామని, రెండు రోజులలో వీరిపై క్రిమినల్ కేసులు పెట్టుబోతున్నట్లు ఎమ్మెల్యే కందికుంట తెలిపారు. పట్టాలు పొందిన వారి జాబితాను కులంకుశంగా పరిశీలించిన తర్వాత రెవెన్యూ అధికారులకు పట్టాలు పొందిన వారి వివరాలు అందిస్తామని, ఆపై పట్టాలను రద్దు చేస్తామన్నారు. తనకు ఎవరిపై ఎలాంటి కక్ష లేదని, కదిరి అభివృద్ధి కోసం కఠిన చర్యలు తీసుకొంటున్నామని తెలిపారు.

ప్రజలు దొంగలకు వత్తాసు పలకడం కాదని, సరైన నాయకత్వానికి మద్దతు పలికాలని సూచించారు. భూముల కబ్జా దారులు, రాజకీయం ముగుసులో వ్యాపారం చేసిన వారు ప్రజలు గుర్తించాలన్నారు. నియోజకవర్గంలో ఇక ఇలాంటి ఆటలు సాగవని.. దొంగలు, కబ్జాదారులు, అక్రమార్కులు తట్టా, బుట్టా సర్దుకోవాలని ఎమ్మెల్యే హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇసుకను ఉచితంగా అందించాలని ఇసుక నూతన పాలసీ తీసుకొచ్చారని, కేవలం ట్రాక్టర్ బాడుగ, ఇతర ఖర్చుల కోసం రూ. 3,500మించి ఒక్క రూపాయి చెల్లించవద్దన్నారు. కానీ కదిరి నియోజకవర్గంలో ట్రాక్టర్ ఇసుక రూ.6,500లకు విక్రయిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. నేటి నుంచి ఎవరైన ఇసుకను రూ. 6,500లకు విక్రయిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు పెడతామన్నారు. ఇసుకను ఉచితంగా అందించాలని, ఇసుకను వ్యాపారంగా చేస్తున్న ట్రాక్టర్ యజమానులు ఇలా విక్రయిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. అందుకే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఇసుక కావాల్సిన వారు వాగులలో నుండి ఎడ్లబండ్లపై ఉచితంగానే తీసుకెళ్లవచ్చా న్నారు. ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు ప్రభుత్వం మంచి ప్రభుత్వమని, మంచి నిర్ణయాలతో ప్రజలు అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. కదిరి నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని, కదిరిని టూరిజం సర్క్యూట్‌గా హబ్‌గా, పారిశ్రామికంగా అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రెండు సంవత్సరాలలోనే నియోజకవర్గ అభివృద్ధిని చేసి చూపుతానని తెలిపారు.

# మ(ద్యం)ధ్యే మార్గం

▸▸ మొదటి పేజీ తరువాయి

రాజకీయంగా బలమైన నాయకులు ఉన్న నియోజక వర్గాల్లో మామూళ్ల విషయంలో కొంత తగ్గించిన మిగిలిన నియోజకవర్గాల్లో భారీ స్థాయిలో మామూళ్లు డిమాండ్ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**బెల్టు మాటున భారీ వసూళ్లు..**

మామూళ్లిస్తే బెల్ట్ షాపులను సైతం గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రతి మద్యం షాపుకు 3 నుంచి 5 మద్యం షాపులు వెలసినట్లు తెలుస్తోంది. బెల్ట్ షాపు ఏర్పాటు వెనుక ఎక్సైజ్ శాఖ నుంచి లోపాయకారి ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. ప్రతి నెలా రూ. 4000 నుంచి రూ. 5000 దాకా పిక్చర్ రూపంలో మామూలు నిర్ణయించినట్లు సమాచారం. బెల్ట్ షాపుల ద్వారా లక్షలాది రూపాయలు వెనుకేసుకోవడానికి రంగం సిద్ధం చేసుకోగా అదే స్థాయిలో పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్లో వారీగా కూడా మామూలు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

**ఇటీవల ముగ్గురిపై కేసు నమోదు..**

ధర్మవరం పట్టణ పరిధిలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులను ఇటీవల పట్టుకొని కేసులు నమోదు చేశారు. మద్యం ఏర్పాటు తర్వాత



జిల్లాలో ఇదే తొలి కేసుగా చెప్పుకుంటున్నారు. అందులో పట్టుబడిన ఓ వ్యక్తి సామాజిక మాధ్యమం ద్వారా తమ ఆవేదనను బహిరంగంగా వ్యక్తం చేశారు. నమ్ముకున్న పార్టీ నాయకుల సూచన మేరకే బెల్ట్ షాప్ ఏర్పాటు చేశామని ఎక్సైజ్ శాఖ పట్టుకొచ్చిన పట్టించుకునే నాథుడే లేరని వాపోయారు. ఎక్సైజ్ శాఖ అధికారులు కూడా తమ వద్ద ఉండే డబ్బులు లాక్కోవడమే కాకుండా కేసు నమోదు చేసి ఆపై స్టేషన్‌కు పిలిపించి పంపించారని వాపోయారు. అయితే నిబంధనలు మేరకు నడుచుకోవాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం తప్పు చేసిన వారిపై కేసు నమోదు చేయడం కరెక్ట్ అయినప్పటికీ వారి నుంచి డబ్బులు దొబ్బేయడం చూస్తుంటే ఆ శాఖలో ఏ స్థాయిలో మామూళ్ల కోసం ఎదురుచూస్తున్నారో చెప్పకనే తెలుస్తోంది.



## టీటీడీ బోర్డు పాలకమండలి సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే రాజు

▸▸ మొదటి పేజీ తరువాయి

మండలి సభ్యులు ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు నాయుడు టిటిడి బోర్డు మెంబర్ గా ఎంపిక చేయడం ద్వారా ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. కలియుగం వైకుంఠ వెంకటేశ్వర స్వామికి సేవ చేసే భాగ్యం దక్కడం ఎన్నో జన్మల అదృష్టమన్నారు. తిరుమల దేవస్థానానికి వచ్చే భక్తులకు సేవ చేయడం సాక్షాత్తు ఆ వెంకటేశ్వర స్వామికి సేవ చేయడమే నని ఆయన తెలిపారు. గత వైఎస్ఆర్సిపి ఐదేళ్ల పాలనలో తిరుమలలో అనేక అపచార కార్యక్రమాలు చేసి తిరుమల పవిత్రతను నాశనం చేశారని ఆయన గత ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ప్రస్తుతం కూటం ప్రభుత్వం లో తిరుమలకు వచ్చే భక్తులకు ఎటువంటి సమస్యలు లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ రాజు, సతీమణి ఉమాదేవి, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిలో మరోసారి బయటపడ్డ వర్గపోరు

▸▸ మొదటి పేజీ తరువాయి

శంకర్‌నారాయణ వర్గం నాటి నుండే ఉషశ్రీ నాయకత్వాన్ని వ్యతిరేకిస్తు వస్తున్నారు. ఎన్నికల్లో ఉషశ్రీచరణ్ ఘోరంగా ఓడిపోవడం జరిగింది. దీంతో నియోజవకర్గ వ్యాప్తంగా అధిక మంది శంకర్‌నారాయణ వర్గీయులు సహకరించలేదని అధిష్టాన వర్గానికి ఎన్నికల అనంతరం ఉషశ్రీచరణ్ ఫిర్యాదు చేసినట్లు పుకార్లు వినిపించాయి. ఇటీవల జగన్‌మోహన్‌రెడ్డి ఉషశ్రీచరణ్ జిల్లా అధ్యక్షురాలుగా పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఎంపిక చేయగా ఈ ఎంపిక మాకు సరికాదని, నియోజకవర్గ వ్యాప్తంగా శంకర్‌నారాయణ వర్గీయులు రెండు, మూడు పర్యాయాలు జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకొని మీకు న్యాయం చేస్తామని మామీ ఇచ్చినట్లుగా ప్రచారం జరిగింది. అయితే ఏ విషయంలోను ఉషశ్రీకి సహకరించకూడదని నిర్ణయం తీసుకున్న శంకర్‌నారాయణ వర్గీయులు పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి కూడా గైర్హాజరయ్యారు. మండలంలోని వైఎస్సార్‌సిపి ఉన్న ఎంపిపి, వైస్ ఎంపిపితో పాటు సర్పంచులలో 13మంది, ఎంపిటిసి 16మంది, అనేక మంది సీనియర్లు వైకాపా నాయకులు గైర్హాజరు కావడంతో మరోసారి వర్గ విభేదాలు బయటపడ్డాయి. తమ అధిపత్యాన్ని నిరూపించుకోవడానికి పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి పక్క మండల కార్యకర్తలను తీసుకువచ్చారన్న ప్రచారం జోరుగా సాగుతుంది. అయితే ఈ వర్గపోరు దేనికి దారితీయునోనని కార్యకర్తలను చర్చించుకుంటున్నారు.

## పోలీసుల విస్తృత దాడులు

### గత నెల రోజుల్లో జిల్లా పోలీసుల ఎన్ఫోర్స్మెంట్ వర్క్ వివరాలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది గత నెలలో మట్కా, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకున్నారు. రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు చేపట్టి కేసులు కూడా నమోదు చేశారు. హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 12,546 కేసులు నమోదు చేశారు. రూ. 28,30,280/- లు ఫైన్స్ వేశారు. పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజల బతుకులను ఛిద్రం చేస్తున్న మట్కా, పేకాటలపై విస్తృత దాడులు నిర్వహించారు. మట్కాకు సంబంధించి 82 కేసులు నమోదు చేసి 138 మందిని అరెస్టు చేశారు. వీరి నుండీ రూ. 21,94,570/- ల నగదు స్వాధీనం చేసుకున్నారు. పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి 118 కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో 344 మందిని అరెస్టు చేసి రూ.10,33,170/- నగదు సీజ్ చేశారు. బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 1202 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 322 కేసులు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో రాత్రి వేళ జిల్లాలో కొనసాగుతోన్న గస్తీ....బ్యాంకులు, ఏటిఎం కేంద్రాల వద్ద పటిష్ట భద్రత చేపట్టిన పోలీసులు గంజాయి, తదితర మాదక ద్రవ్యాలు... అక్రమ మద్యం, నాటు సారా, తదితరాలు అక్రమ రవాణా జరుగకుండా క్షుణ్ణంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. సమస్యాత్మక/ ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల్లోని పోలీస్ పికెట్ల సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఆకస్మిక తనిఖీలు చేసారు. మాదక ద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాల గురించి మరియు నూతనంగా అమలవుతున్న మూడు చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టి, కొత్త చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు.

## జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డి.డిగా ఎస్.ప్రతాప్ సూర్యనారాయణరెడ్డి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటి డైరెక్టర్ (డి.డి)గా ఎస్.ప్రతాప్ సూర్యనారాయణరెడ్డిని నియమిస్తూ ఆ శాఖ రాష్ట్ర డైరెక్టర్ కార్యాలయం నుంచి బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. మరో రెండు.మూడు రోజుల్లో ఆయన జిల్లా డి.డిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం. గతంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జెడిగా విధులు నిర్వహిస్తున్న మధుసూదన్‌రావును మూడు నెలల క్రితం రాష్ట్ర కార్యాలయానికి బదిలీగా వెళ్లారు. అప్పటి నుంచి బీసీ సంక్షేమ శాఖ డి.డి కుష్బు కొరారినే సాంఘిక సంక్షేమ శాఖ డి.డిగానే అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎట్టకేలకు జిల్లాకు సాంఘిక సంక్షేమశాఖకు రెగ్యులర్ డి.డిగా ఎస్.ప్రతాప్ సూర్యనారాయణరెడ్డి వచ్చారు.

## భూసమస్యల పరిష్కారం దిశగా రెవెన్యూ గ్రామ సభలు

**పరిగి మేజర్ న్యూస్ :** పరిగి మండలం లో ఈ నెల 8నుంచి 27వ తేదీ వరకూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎమ్మార్వో హసీనా సుల్తానా ఓ ప్రకటనలో వెల్లడించారు మండలంలోని 11గ్రామపంచాయితిలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు.రెవెన్యూ సంబంధిత రేషన్ కార్డు ఇంటిపట్టాలు పాస్ పుస్తకాలు సంబంధించిన సమస్యలపై ఎమ్మార్వో ఆర్ ఐ ఎనిమిది మంది అధికారులు అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. 8 ఊట్కూరు 12 శిరికోళం 13 ఎర్రగుంట 14 పి నరసాపురం 15 పైడేటి 19 శాసనకోట 20శ్రీరంగరాజుపల్లి 21పరిగి 22మోద 26కోడిగేనహళ్లి 27 బిచ్చగానిపల్లి గ్రామ రెవెన్యూ సభ నిర్వహిస్తామని ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట

### బెల్డోన్ బ్రహ్మశ్రీ జి రామనాథ శాస్త్రిలు ద్వారా ప్రతిష్టాపన



**కూడేరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముద్దుల పురం గ్రామం ఎస్సీ కాలనీ యందు బుధవారం గ్రామ దేవత అయిన శ్రీ ముత్యాలమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవముగా బిల్డెన్ బ్రహ్మశ్రీ జి రామనాథశాస్త్రిలు ద్వారా వేద పండితులు ఆధ్వర్యంలో బ్రహ్మోత్తమైన యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట మరియు ఉదయం విగ్రహ అలంకారం, ప్రతిష్ట హెూమములు, చండీ హెూమము, బలి అమ్మవారి దర్శనము మహా మంగళహారతి భక్తులకు తీర్థ ప్రసాదము వినియోగము చేపట్టారు. గత మూడు రోజుల నుండి నూతన ఆలయము నందు విశేష పూజలు చేపట్టారు. ఆలయ నిర్మాణం కొరకు ఎస్సీ కాలనీపెద్దలు, గ్రామ పెద్దలు విరాళాల సేకరించి దాదాపు 75 లక్షల రూపాయలతో ఆలయ నిర్మాణం చేపట్టారు. శ్రీ ముత్యాలమ్మ విగ్రహ దాత అయిన బెల్డోన్ బ్రహ్మశ్రీ జి రామనాథశాస్త్రిలు ఆలయమునకు అమ్మవారి విగ్రహమును దాతగా సమర్పించారు. ముత్యాలమ్మ ఆలయ నిర్మాణం దాదాపు మూడు సంవత్సరాలుగా దాతలతో విరాళాలు సేకరించి ఆలయమును నిర్మించినట్లు ఎస్సీ కాలనీ పెద్దలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు మాట్లాడుతూ మా దేవాలయం నిర్మాణం కొరకు పలు రకాలుగా విరాళాలు అందజేసిన దాతలు అందరికీ చల్లని చూపులతో ముత్యాలమ్మ ఆశీర్వాదముతో వారి కుటుంబ సభ్యులను అందరినీ చల్లగా కరుణించవలెనని వారు అమ్మవారిని కోరుకున్నట్లు ఎస్సీ కాలనీ పెద్ద మనుషులు విలేకరులకు తెలిపారు.

## డిఎస్పీ శ్రీనివాస్‌ను, కమిషనర్ అహమ్మద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి మైనార్టీ నాయకులు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణ టీడీపీ పార్టీ మైనారిటీ నాయకులు బుధవారం డిప్యూటీ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ ఆముదల శ్రీనివాస్‌ను, గుంతకల్లు మున్సిపల్ కమీషనర్ నయూం అహమ్మద్ సాబ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో టీడీపి పార్టీ సీనియర్ నాయకులు, ప్రధాన కార్యదర్శి గుజిరి మహమ్మద్ ఖాజా, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, టెంకాయల యూసుఫ్, కె వలి బాషా, షైక్ ఫాజులు రెహమాన్, రంజాన్, ఆటోఖాజా, పప్పురు బాషా, సద్దాం, షామీర్ బాషా, సయ్యద్ సాధక్ వలి, హాజీ మాబు సాబ్, సయ్యద్ మాబు సాబ్, రేహిమతుల్లాహ్ తదితరులు పాల్గొన్నారు.



## కంబదూరు విద్యార్థులకు హాకీ కిట్లు వితరణ..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** కమ్మదూరు పాఠశాలలో హాకీ క్రీడను అభివృద్ధి చేయడంలో భాగంగా పాఠశాల పీడి లలితమ్మ చొరవతో కళ్యాణదుర్గం హాకీ అసోసియేషన్ అధ్యక్షులు రాజు అడిగిన వెంటనే తన దాతృత్వాన్ని చాటుకున్నారు. తమ్ముడు పాఠశాల విద్యార్థుల కోసం 20 హాకీ స్టిక్స్, బాల్స్, 10 మార్కర్లు 10 కోళ్లు వితరణ గావించారు. పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజు గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ ఇతర ఉపాధ్యాయ సిబ్బంది కళ్యాణదుర్గం హాకీ క్లబ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## విరిగిన బెంచీలకు రీమోడల్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలోని నిరుపయోగాకరంగా ఉన్న బెంచీలను రీమోడల్ చేసి వాటిని విద్యార్థులు చదువుకోవడానికి అనుకూలంగా టేబుల్స్‌లను తయారు చేయించారు. ఇంజినీరింగ్ వర్క్ షాపులో ఉన్న పరికరాలను, నైపుణ్యాన్ని ఉపయోగించి టేబుల్స్ ను రూపొందించారు. ఇవి విద్యార్థులకు అనుకూలంగా ఉపయోగకరంగా ఉంటాయని, తక్కువ కర్చుతో తయారు చేయించామని హెచ్ఓడి డాక్టర్ కళ్యాణి రాధ ఈ వర్క్ షాపు ఇంచార్జ్ ఆఫీసర్ డాక్టర్ పి. ఓం ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర మెకానికల్ సిబ్బందిని అబినంధించారు. కార్యక్రమంలో మెకానికల్ ఆచార్య బి. చంద్ర మోహన్ రెడ్డి, డాక్టర్ డి.ఆర్. శ్రీనివాసన్, మెకానికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జేఎన్టీయూఏ సీఈఏ ఆచార్యులు బి.అజిత కు డాక్టరేట్ ప్రదానం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీ రింగ్ విభాగంలో సుదీర్ఘ పరిశోధనలో భాగంగా అనంతపురం జేఎన్టీ యూ యూని వర్సిటీ బి.అజిత కి డాక్టరేట్ ప్రధానం చేశారు. జేఎన్టీ యూఏ సివిల్ విభాగం సీనియర్ ఆచార్యులు జేఎన్టీయూఏ ఇంచార్జ్ ఉపకుల పతి ఆచార్య హెచ్. సుదర్శన రావు పర్యవేక్షణ లో సివిల్ ఇంజ నీరింగ్ విభాగంలో ఏ స్టడీఆన్‌ది ఎఫెక్ట్ అఫ్ ఏఐ 203 నానో పార్టికల్స్ ఆన్ వర్కబిలిటీ, స్ట్రెంత్ అండ్ డ్యూరబిలిటీ, క్యారెక్టరిస్టిక్స్ అఫ్ హై స్ట్రెంత్ కాంక్రీట్ అనే అంశంపై పరిశోధన చేసిన బి. అజితకి సదరు యూనివ ర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. పరిశోధక విద్యార్థి బి.అజిత జేఎన్టీ యూఏ ఇంజినీరింగ్ కళాశాల సివిల్ విభాగం లో అధ్యాపకురాలుగా సివిల్ విభాగం హెచ్ఓడిగా పనిచేస్తూ జేఎన్టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళా శాల సివిల్ విభాగంలో పిహెచ్‌డి పట్టాను పొందారు. ఈ డాక్టరేట్ పొందిన బి.అజిత ని పలువురు అధ్యాపకులు అభినందించారు.

## రీ - సర్వేకు ప్రజలు సహకరించండి..

భూ వివాదాలు, ఆస్తుల తగాదాలకు పరిష్కారం పొందండి..!

- తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి మున్సిపాలిటీ పరిధిలో 100 సంవత్స రాల తరువాత ఆంధ్రప్రదేశ్ రీ - సర్వే ప్రాజెక్టు సర్వే ప్రారంభమవుతు ందని.. ఈ సర్వేకు పట్టణ ప్రజల సహకరించి దాని ద్వారా కలిగే ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ పట్టణ ప్రజలను కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. అందులోని సారాంశం ఇలా ఉంది. పురపాలక శాఖ కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సి పల్ అడ్మినిస్ట్రేషన్ వడ్డేశ్వరం ఆదేశాల మేరకు తాడిపత్రి మున్సిపాలిటీ పరిధిలో వంద సంవత్సరాల తర్వాత ఆంధ్రప్రదేశ్ రీ–సర్వే ప్రాజెక్టు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అర్బన్ రీ–సర్వేలో ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని భూ వివాదాలు, ఆస్తి తగదాలు ఉన్నతాధికారుల సమక్షంలో పరిష్కరించబడి సంబంధిత యజమానులకు ఆంధ్రప్రదేశ్ రీ–సర్వే ప్రాజెక్టు పత్రం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. డ్రోన్ కార్పొరేట్ వర్క్ ఓవర్ వంటి ఆధునిక పరికరాల ద్వారా ప్రతి స్థిరాస్తులను అత్యంత కచ్చితంగా భూ అక్షాంశ, రేఖాంశాలతో గుర్తించి కొత్త సర్వే, రెవెన్యూ రికార్డులు తయారు చేయ బడతాయన్నారు. ప్రతి యజమానికి సవరించిన రికార్డుల వివరాలు అండ ర్ సెక్షన్ (యు/ఎస్)9(2) నోటీసు ద్వారా తెలియజేస్తామన్నారు. ఇందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే వార్డు సర్వే బృందాల ద్వారా అప్పీలు చేసుకునే సౌకర్యం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రీ - సర్వే ప్రాజెక్టు ద్వారా కలిగే ప్రయోజనాలను కూడా ఆయన ఈ సందర్భంగా వివరించారు. ప్రభుత్వం నుండి భూ యజమానికి సంబంధించి విశిష్ట గుర్తింపు నెంబరును కేటాయిస్తారు. సర్వే సిబ్బంది భూమి లేదా స్థలం సర్వే చేసేట ప్పుడు భూ యజమానులు తమకు సంబంధించిన భూహక్కు(రిజిస్టర్ డాక్యుమెంట్స్) జిరాక్స్ పత్రాలతో తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.





## శ్రీ చైతన్యలో మెగా రక్తదాన శిబిరం విజయవంతం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్ పర్సన్ ఝాన్సీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైనదని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ఝాన్సీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ మెగా రక్తదాన శిబిరానికి జిల్లా నలుమూలల నుంచి విశేష స్పందన లభించినదన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల ఉద్యోగులతో పాటు మిత్రులు, శ్రేయోభిలాషులు 126 మంది రక్తదానం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని స్థానికంగా ఉన్న శ్రీనిత వాలంటరీ బ్లడ్ బ్యాంక్ వారు రక్తదానానికి అవసరమైన కిట్లు అందజేయగా, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ సహకారంతో రక్త దాతలకు పండ్లు సమకూర్చారు. వీరి ఇద్దరికీ ఏజీఎం సుబ్బారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి, మీడియా మిత్రులకు, విద్యార్థి నాయకులకు అందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్స్ కు చెందిన ప్రిన్సిపల్స్, కోఆర్డినేటర్స్, డీన్ లు, ఉపాధ్యాయులు, శ్రీ చైతన్య జూనియర్ కాలేజీకి చెందిన డీన్, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## దేవాలయం ఆవరణలోకి మురికి నీళ్లు వదలడాన్ని అరికట్టండి

జిల్లా కలెక్టర్లకు చెప్పినా ఫలితం శూన్యం...

దేవాలయం పవిత్రతను కాపాడండి - ఆలయ కమిటీ సభ్యులు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండల పరిధిలోని హనకనహాల్ గ్రామము నందు గల బచ్చన కళేశ్వర స్వామి దేవాలయం ఆవరణలోకి గ్రామం ప్రజల బాత్రూం నీళ్లు అన్ని దేవాలయ ఆవరణలోకి వస్తున్నాయని ఆలయ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదన్నారు. ఆలయంలోకి వదులుతున్న మురికి నీరు నరకట్టి ఆలయ పవిత్రతను కాపాడాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు. ఇదే విషయమై హణకనహాల్ గ్రామము నందు తహశీల్దార్ ఫణి కుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎస్సై ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేవాలయం ఆలయం ఆవరణంలోనికి గ్రామంలోకి చెందిన బాత్రూం నీళ్లు మురికి నీరు మొత్తము దేవాలయం ఆవరణంలో నికి వదులుచున్నారు. ఈ విషయం ఇదివరకే స్పందన కార్యక్రమంలో దేవలయ కమిటీ సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ విషయాన్ని కలెక్టర్ పరిశీలించి పురావస్తు శాఖ వారిని పంపించి నిజా నిజాలు తెలుసుకున్నారు. అప్పటినుండి ఈ సమస్య ఎక్కడ ఉన్న గొంగళి అక్కడే ఉన్న చందం గా ఉంది అన్నారు. ఇటీవల కొంతమంది అధికార పార్టీ నాయకులు గ్రామం లోనికి ఎమ్మార్వోని, ఎస్ఐని, ఎంపీడీవోని పిఆర్‌డిఓ ని పిలిపించి ఎలాగైనా మురికి నీరును దేవాలయం ఆవరణంలోనే పోయేటట్టుగా చేయాలని చూస్తూ ఉన్నారన్నారు. ఈ విషయము ఇదివరకే రాయదుర్గం ఎమ్మెల్యే కి కూడా విన్నవించుకోవడం జరిగినది అన్నారు. అయిన కూడా పట్టువదలని విక్రమా ర్కుల తమదే మాట చెల్లింపు కావాలని ఉద్దేశపూర్వకంగా దేవాలయముకు వచ్చు భక్తులను ఇబ్బంది పెట్టుటకు రోడ్డుపైన గుంతలు ఉండే విధంగా చేసి నీరును అందులో వదిలి దేవాలయంలోనికి పోయే విధంగా వాళ్లు శయశక్తుల ప్రయత్నం చేసి భక్తులను గ్రామంలో చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈరోజు వచ్చిన అధికారులకు కూడా ఇదే విషయం తెలియజేశామన్నారు. అధికారులకు దేవాలయం కమిటీ వారు విన్నవించుకున్నప్పటికీ వారి గోడును పట్టించుకునే నాధుడే కరువయ్యాడు అన్నారు. ఇప్పటికైనా పై అధికారులు రాజకీయ నాయకులు ఈ గ్రామంలోని గ్రామంలోని దేవాలయానికి వచ్చు భక్తులకు ఆటంకం కలగకుండా సమస్యను అరికట్టి ఊర్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉంటుంది. లేనిపక్షంలో ఈ సున్నితమైన అంశము అధికారులు పరిష్కరించాలని ఆర్అండ్‌బి అధికారులు మరియు ఎంపీడీవో ఆర్డీవో పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ దేవాలయం కమిటీ తమ విన్నపాన్ని విన్నవించుకుంటున్నామన్నారు.



## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు నరసాపురం హైస్కూల్ విద్యార్థి ఎంపిక

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సాయి వికాస్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు బాలాజీ పిడి అమర్నాథ్ తెలిపారు. అనం తరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ నవంబర్ ఒకటవ తేదీ అనంతపురం జూనియర్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో అండర్ 14 బాలుర విభాగంలో సాయి వికాస్ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు అర్హత సాధించాడని ఈ నెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు విజయనగరంలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ, పీడీ అమర్నాథ్, పాఠశాల కమిటీ చైర్మన్ రమేష్, ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆశాభవం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతాం

డిఎస్పీ రవిబాబు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండలంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉక్కుపాదం మోపుతామని కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు పేర్కొన్నారు. బుధవారం కుందుర్పి పోలీస్ స్టేషన్లో ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎస్పి విలేకరులతో మాట్లాడుతూ మండలంలో మట్కా ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. మండల కేంద్రంలోని బ్యాంక్ సర్కిల్ వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు కానిస్టేబుల్ ఏర్పాటు చేయాలని ఎస్సై నగేష్ కు సూచించారు. అనంతరం పలు రికార్డును పరిశీలించిన డిఎస్పి ప్రమాదాలు, వివాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నగేష్ స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఎన్నారై విరాళం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** కరణం ఎంఎల్ఎన్ ప్రసాద్ జ్ఞాపకార్థం అమెరికాలో ఉంటున్న వారి కుమారుడు హరిత్ అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అత్యవసర విభాగం క్యాజువాలిటీకి 22 వేల రూపాయల విలువగల 2 వీల్ చైర్స్. 2 ఫుడ్ టేబుల్స్‌లి ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి డిప్యూటీ ఆర్ ఎం ఓ డాక్టర్ సునీత కు వాటిని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలంబన జనార్ధన్, లలిత ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. వారిని డాక్టర్ సునీత ప్రత్యేకంగా అభినందించారు. ఆసుపత్రి అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరం అని తెలిపారు.

# జర్నలిస్టుల అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తాం

## – బిజెపి రాష్ట్ర నాయకులు మేడికుర్తి హరి



**హిందూపురం మేజర్ న్యూస్:** జర్నలిస్టుల అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తానని బిజెపి రాష్ట్ర నాయకులు మెడికుర్తి హరి వెల్లడి. స్థానిక పట్టణంలోని ప్రెస్ క్లబ్ పునరుద్ధీకరణలో భాగంగా పలువురు దాదాల సహకారంతో నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవీకరణకు బుధవారం బిజెపి రాష్ట్ర నాయకులు మేడికుర్తి హరి తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ 3 సీసీ కెమెరాలను, 5 వాల్ ఫ్యాన్లను ఆయన విశాల హృదయంతో అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవకే అంకితమైన పార్టీలో ఎటువంటి పదవులు ఇచ్చిన పదవులకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రజాసేవకే అంకితమైన నిరాడంబరమైన వ్యక్తి రాష్ట్ర బిజెపి నాయకులు మేడకుర్తి హరి ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం ఇలాంటి సహాయ సహకారాలు అందించడం ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేడిపర్తి హరి మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ తమ జీవితాలను పణంగా పెట్టిన జర్నలిస్టు జీవితాలను చూస్తుంటే చాలా గర్వంగా ఉందని అలాంటి జర్నలిస్టుల కోసం నా వంతు సహాయ సహకారాలను ఎల్లవేళల అందిస్తానని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తన వంతు సహకారాన్ని హిందూపురం ప్రెస్ క్లబ్ కు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు, సెక్రటరీ ప్రశాంత్, రిపోర్టర్లు నాగేంద్ర, రాజగోపాల్, ప్రదీప్ గంగయ్య, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో కాంస్య పతకం సాధించిన హీనా ఫైజా




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలలో అనంతపురం నగరంలోని పాతూరు కు చెందిన హీనా ఫైజా అత్యంత ప్రతిభను చాటి పతకాన్ని సాధించింది. కాకినాడ కేంద్రంగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి పోటీల లో ఐదేళ్ల నుంచి ఏడేళ్లలోపు ఉన్న విభాగంలో అత్యంత ప్రతిభను చాటి కాంస్య పతకాన్ని సాధించింది. రెండు రోజులపాటు నిర్వహించనున్న ఈ టోర్నీ తొలి రోజు ఆమె తొలి పతకంతో అనంతపురం జిల్లా కీర్తిని రాష్ట్ర స్థాయికి ఎదిగేలా చేసింది. రెండు రోజులపాటు జరిగే ఈ టోర్నీలో మరిన్ని పతకాలు సాధించాలని కోరుతున్నారు.

# రైతు ఉత్పత్తి సహకార సంఘాలను ఏర్పాటు చేసుకోండి

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రేకులకుంట గ్రామములో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏడీఏ రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సోదరులు అందరు కలసి ఒక గ్రూప్ గా ఏర్పడి రైతు ఉత్పత్తి దారుల సంఘమును ఏర్పాటు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత తాము పండించిన పంటలను తమ సంఘము యొక్క బ్రాండ్ పేరు మీద అమ్మకములు జరుపవలేనని కోరారు. రైతులు దళారీ దారుల బారిన పడకుండా నాణ్యమైన ఉత్పత్తులను ఎక్కువ పురుగు మందులు వాడకుండా ఎక్కువ ఎరువులు వాడకుండా ప్రకృతి సిద్ధంగా పండించి ఆదాయం గడించ వలేనని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా రైతు సోదరులు అధికారులు వివరించే స్కీం లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో పట్టు పరిశ్రమ అధికారి ఓబుళరెడ్డి, వ్యవసాయధికారి శ్యాం సుందర్, వ్యవసాయ సహాయకురాలు జ్యోష్ణ, ప్రకృతి వ్యవసాయం సహాయకులు ఉమశంకర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# గో వృషభ కళ్యాణం పోస్టర్ల ఆవిష్కరణ

## – సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరగునున్న గో వృషభ కళ్యాణం పోస్టర్‌ను ఆవిష్కరించిన మల్లాది వెంకట రామనాథ శర్మ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నవంబర్ 12వ తేదిన సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గోమాత వృషభ రాజ కళ్యాణం పోస్టర్ ను శృంగేరి జగద్గురు పీటం అస్థాన విద్వాంసులు బ్రహ్మశ్రీ మల్లాది వెంకట రామనాథ శర్మ వారు శారద నగర్ లోని శృంగేరి శారద పీటంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లాది వెంకట రామనాథ శర్మ వారు మాట్లడుతూ కార్తిక మాసం శివకేసవులకు పిత్రికరమైన మాసం అని ఈ మాసం లో ప్రతి రోజు ఒక రోజు పండుగేనని ముఖ్యంగా క్షీరాబ్ధి ద్వాదశి ఎంతో విశేషమైన రోజు అని ఈ రోజు దేవతులు మరియు రాక్షసులు పాల సముద్రాన్ని మదించగా అమృతం ఉద్భవించిన రోజు అని అమృతం అనగా మంచి అని సమాజానికి మంచి తెలిపే రోజు అని అంతే కాకుండా శ్రీ మహా విష్ణువు నలుగు నలుగు నెలల పాటు యోగ నిద్ర లో ఉండి ఈ దినం మేలు కొంటడని అందుకే దీనిని ఉద్దన ఏకాదశి అంటారని ఎప్పుడో మన పూర్వికులు ఆచరించే గో వృషభ కళ్యాణం తిరిగి ప్రస్తుత పరిస్థితులలో నిర్వహించడం అభినందనీయామని ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో గోవుల నుండి పాలు లభిస్తున్నాయని గో ద్వార గోమయం, గో మూత్రం, ఇలా ఎన్నో ఉపయోగాలు వున్నాయని గోవులను మాత్రమే పెంచమని ప్రచారం చేస్తున్నారని గోవులతో పాటు వృషభ రాజ లను కూడా పెంచితే గోవుల సంఖ్యా పెరుగుతుందని కాని అందుకు భిన్నంగా కృత్రిమ గర్భ ధారణ ద్వార గో సంతతి పెంచుతున్నారని సహజ సిద్దంగా గో సంతతి పెరగాలని తద్వారా పాడి పంటలు వృద్ధి చెందుతాయని ఆయన తెలిపారు. సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయి కుమార్ మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో మొట్ట మొదటి సారిగా చతుర్మాష దీక్షలో భాగంగా ఈ కళ్యాణన్ని ఈ నెల 12వ తేది మంగళ వారం నాడు కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయం వలి స్వామి ఆశ్రమంలో నిర్వహిస్తున్నామని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనలని కోరారు. ఈ కార్యక్రమం లో దేవాలయం మేనజర్ సత్య ప్రసాద్, అర్చకులు మోహన్ శర్మ,సాయి ట్రస్ట్ సభ్యులు రాఘవేంద్ర, నారాయణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛను హరిస్తున్న కూటమి ప్రభుత్వం

## – అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం సలీం




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** బుధవారం అనంతపురంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు మొఘల్ సైఫుల్లా బేగ్ , నరసింహులు తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ... రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం నడుస్తోందా, రెడ్ బుక్కులో రాసినటువంటి రాజ్యాంగం నడుస్తోందా అన్న అనుమానం కలుగుతుంది అన్నారు. సోషల్ మీడియాలో వైకాపా కార్యకర్తలు, సామాన్య ప్రజలు ప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేస్తే కేసులు నమోదు చేయడం ప్రజల స్వేచ్ఛను హరించినట్లే అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కే లేకుండా చేయాలని ఉద్దేశంతోనే విచ్చలవిడిగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై కేసులు నమోదు చేయడం దారుణం అన్నారు. పోలీసులు కూడా చట్ట ప్రకారమే వెళ్లాలి గాని మరి పరిధి దాటి వెళ్లడం సరైంది కాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని సమయంలో కచ్చితంగా 41ఎ నోటీసు ఇవ్వాలని ఉత్తర్వులు ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును పోలీసులు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. అధికారంలో రాకముందు చంద్రబాబు నాయుడు గారు సాధ్యం కానీ హామీలన్నీ ఇచ్చి సోషల్ మీడియాలో హామీలు నెరవేర్చాలని ప్రశ్నించినందుకు వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ రాజకీయం చేస్తున్నారని దుయ్య బట్టారు. ఎక్కడికక్కడ రాత్రి వేళలోనూ, ప్రయాణంలో ఉన్న వారిని, వ్యాపారం చేసుకుంటున్న వారిని, పొలాల్లో ఉన్న వారిని ఉన్నఫలంగా అరెస్టు చేసి ఎక్కడికి తీసుకెళుతున్నారో తెలియని పరిస్థితి ఉందన్నారు. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు ఇప్పటిదాకా 90 కేసులు వరకు నమోదు చేశారంటే రాష్ట్రంలో రాజ్యాంగం అమలు అవుతుందా అన్న అనుమానం కలుగుతుంది అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా, అరెస్టులు చేసి అణగ దొక్కాలని చూసినా సోషల్ మీడియా కార్యకర్తలపై ఎన్ని కేసులు నమోదు చేసిన భయపడే ప్రసక్తే లేదన్నారు. పోలీసులు కూడా ప్రభుత్వ పెద్దలు ఏది చెబితే దానికి తల ఊపడం మానుకుంటే ప్రజల్లో పోలీసు వ్యవస్థపై నమ్మకం ఉంటుందని హితవు పలికారు. ప్రభుత్వం వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి కేసులు నమోదు చేసినంత మాత్రాన ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్నటువంటి వ్యతిరేకత తగ్గిపోతుందా అన్నారు.

# హెూంమంత్రిపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలి

## – ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పుజారి చెన్నకేశవులు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనితపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను వెనుక్కు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పూజారి చెన్నకేశవులు డిమాండ్ చేశారు. బుధవారం నగరంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా మద్యం ఏరులై పారుతుండడంతో గంజాయి మత్తులో యువత అంతా మునిగితేలుతుందని, ఈ క్రమంలోనే మహిళలు, బాలికలు, విద్యార్థినిలకు ఆత్యాచారాలు, వేధింపులు, దాడులు పెరిగిపోతున్నాయని, ఈ విషయం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రివర్గ సమావేశం నిర్వహించి ఆ సమావేశంలో మహిళలపై జరుగుతున్న దాడుల నివారణపై చర్చించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అంతే తప్ప రాష్ట్రంలో శాంతిభదత్ర అదుపు తప్పిందని, మహిళలపై ఆత్యాచారాలు పెరిగిపోయాయని, లా అర్డర్ ఫెయిలయిందని, ఇలాగైతే రాష్ట్ర హెూంశాఖమంత్రి పదవీని తానే తీసుకుంటానని వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. దీన్ని బట్టి చూస్తే పవన్ కళ్యాణ్ దళిత మహిళ అయిన హెూంశాఖమంత్రి వంగలపూడి అనితపై బాధ్యతలు సక్రమంగా నిర్వహించలేదని చెబుతున్నారన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన శాఖను సరిగ్గా నిర్వహించడం లేదని మరొక మంత్రి అంటే ఎలా ఉంటుందో ఒకసారి ఆలోచన చేసుకుంటే బాగుంటుందని తెలిపారు. తక్షణమే పవన్ కళ్యాణ్ హెూంమంత్రి వంగలపూడి అనిత పై చేసిన వ్యాఖ్యలు తక్షణమే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# రీ సర్వేలో దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

**- డిఏఓ కతిజున్ కుప్రా**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రీ సర్వేలో సబ్ డివిజన్ పరిధిలోని దరఖాస్తులు అన్నింటి కూడా వెంటనే పరిష్కరించాలని డిఏఓ కతిజూన్ కుప్రా తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో మహేష్ ఆదేశాల మేరకు డివిజన్లోని మండల తహశీల్దారులు, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం కతిజున్ కుప్రా మాట్లాడుతూ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేష్ ఆదేశాల మేరకు రీ సర్వే పూర్తి అయిన వివరాలను వెనివెంటనే పంపాలని తెలిపారు. ఎఫ్ లైన్స్, పట్టా సబ్ డివిజన్స్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు స్వీకరించిన అర్జీలు, సర్వీస్ లెవెల్ అగ్రిమెంటు లోపు పూర్తి చేయాలని వారు తెలిపారు. అదేవిధంగా రీ సర్వే గ్రామసభలలో వచ్చిన అర్జీలకు నోటీసులను వెంటనే జారీచేసి, పొలము వద్ద హాజరైన పట్టాదారుల అందరి అంగీకరణతో నివేదికను తీసుకొని, మండల సర్వేయర్లు, తహశీల్దారుల లాగిన్‌లో నుండి సర్వే భూమి రికార్డుల అధికారి పుట్టపర్తి వారికి పంపి వారితో అంగీకారం తీసుకోవాలని తెలిపారు. అనంతరం ఎల్ పి ఎం కరెక్షన్ మోడ్యూల్ ద్వారా పూర్తి చేసి రీ సర్వే జరిగిన గ్రామాలలో రైతుల సమస్యలు పరిష్కరించాల్సిందిగా వారు తెలిపారు. రీ సర్వే గ్రామసభల యందు జాయింట్ ఎల్పీఏములు కేటాయించిన రైతుల దాఖలు చేసిన సబ్ డివిజన్ దరఖాస్తులు వెనువెంటనే పరిష్కరించాలని ఈ సమావేశంలో తెలపడం జరిగిందని వారు తెలిపారు. ఈ శిక్షణ సమావేశంలో ఏడు మండలాల తహశీల్దారుల, డివిజనల్ ఇన్స్పెక్టర్లు అంజలీదేవి, మురళీకృష్ణ, శామ్యూల్ బాబు, అన్ని మండలాల మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు, మాస్టర్ ట్రైనర్స్, పరిగి మండల డిప్యూటీ సర్వేయర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల ద్వారా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం..

**-మండల టిడిపి నాయకులు**




**రామగిరి మేజర్ న్యూస్:** గ్రామ సభల ద్వారా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం అని మాజీ ఎంపీపీ పరందామ యాదవ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గ్రామ సచివాలయంలో గ్రామ సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఏపీఓ సూర్యనారాయణ, వీఆర్వో యజ్ఞ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఇటీవలే రామగిరి మండలాన్ని మధ్యంతర కరువు మండలం గా ప్రకటించడం జరిగింది అని కావున గ్రామసభల ద్వారా రామగిరి మండలాన్ని అభివృద్ధి చేసుకుందామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మండలంలో అనేక కార్యక్రమాలను చేపట్టి రామగిరి ని అభివృద్ధి పథంలో సాగేటట్లు చేయాల్సిన బాధ్యత మన అందరిదీ అని, అలాగే అభివృద్ధి కార్యక్రమాలు అనగా ఉపాధి హామీ పని దినాలు పెంచుకోవడం, రోడ్లు వేసుకోవడం, పశువుల చెరువు నిర్మాణం, మంచినీటి చెరువుల పునరుద్ధరణ ,గ్రామపంచాయతీ ప్రభుత్వ ఖాళీ స్థలంలో పల్లెవనం పెంపకం, రోడ్లకు ఇరువైపులా మొక్కలు పెంచడం, ప్రభుత్వ సంస్థల్లో మొక్కలు పెంచడం ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు అన్ని మనము చేపట్టి మన రామగిరి పంచాయతీని అభివృద్ధి చేసుకుందామని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ రామంజి, టిడిపి నాయకులు గుర్రం శ్రీనివాసులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పేపర్ శ్రీనివాసులు, రాప్తాడు టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ ,రామగిరి డీలర్ నరసయ్య, పూజారి అక్కులప్ప, కంచుకుంట దుర్గ ,కానుగులకుంట తిరుపాల్ ,గోరంట్ల రామాంజనేయులు, క్రాంతి, నాగరాజు, గద్ది అక్కులప్ప ,బెస్త వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నూతన
# కార్యాలయం ప్రారంభం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** వైసిపి నూతన కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. పట్టణంలోని అరుణప్రకాశ్ రెడ్డి బిల్డింగ్‌లో వైసిపి జిల్లా అధ్యక్షురాలు పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జ్ ఉషశ్రీచరణ్ చేతులమీదుగా నూతన వైఎస్సార్‌సిపి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రజలను మోసగింది కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందని, ఈ రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి చేయడానికి నేటి నుంచే ప్రతి కార్యకర్త కృషి చేయాలని, లక్ష్య సాధన కోసం ప్రతి మండలంలోను నూతన పార్టీ కార్యాలయాలను ప్రారంభించడం జరుగుతు వుందన్నారు. ప్రనజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్న కూటమి ప్రభుత్వాన్ని ఎదురించడానికి కార్యకర్తలపై జరుగుతున్న దౌర్జన్యాలను అరికట్టడానికి ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జయరాం నాయ క్, మండల కన్వీనర్ వీరనారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షు డు శంకర్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, మాజీ ఎంపిటిసి గంగిరెడ్డి తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## రైతుకు ఆర్థిక సహాయం అందజేత



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మల్లాపల్లి పంచాయతీ బుగానపల్లి గ్రామకీ చెందిన రైతు చాకలి శ్రీరాములుకి మండల తెదేపా నాయకులు ఆర్థిక సహాయం అందచేశారు. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు శ్రీరాములు వేరుశనగ వాముకు నిప్పు పెట్టగా వేరుశనగ వాము పూర్తిగా దగ్ధం అవడం జరిగింది. దీనితో నష్టపోయిన రైతును మండలం తెదేపా నాయకులు పరామర్శించి ఇరువై వేల నగదును అందచేశారు. మంత్రి సవిత దృష్టికి తుసుకెల్లి ప్రభుత్వం తరపున ఆదుకొనే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ సోము శేఖర్, పట్టణ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, బెల్లల చెరువు చంద్ర, నీడిమామిడి, శ్రీధర్, మనోహర్, సుబ్రహ్మణ్యం, అజంతుల్లా, బొబ్బిలి రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జిఎం శేఖర్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని గంగంపల్లి కు చెందిన వైసీపీ నాయకులు నాగభూషణం రెడ్డి కుమార్తె వివాహం పట్టణంలోని రాజ్ ఫంక్షన్ హాల్ నందు బుధవారం ఉదయం శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజక వర్గం నాయకులు బొట్టు శ్రీనివాసులు, మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, వెంకటాచలం, లక్ష్మీ నారాయణ, శంకర, షబ్బీర్, గంగాధర్, అశోక్, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వంలో మొదటి స్థానంలో నిలుపుదాం



**ధర్మవరం మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ తరపున సభ్యత్వం చేయడంలో ధర్మవరం మండలాన్ని మొదటి స్థానంలో నిలిపి తమ సత్తాను చాటుదామని టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి పిలుపునిచ్చారు. బుధ వారంధర్మవరం నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, మండల కన్వీనర్ లక్ష్మన్న విజయ సారథి గ్రామ కమిటీ అధ్యక్షుడు పురుషోత్తమ నాయుడు నాయకులు శంకర్ నాయుడు అశ్వత్తా నరేంద్ర చౌదరి బూత్ కన్వీనర్ వెంకటరమణ నారా తిప్పా నాయుడు వెంకట్రాముడు పెద్ద చక్రయ్య మల్లికార్జున తదితరుల ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు నిర్వహించారు.

## జాతీయ సమైక్యత శిబిరానికి విద్యార్థిఎంపిక



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని కెహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న దనుష్ జాతీయ సమైక్యత శిబిరంకు ఎంపిక చేసినట్టు కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్రెడ్డి తెలిపారు. ఈ విద్యార్థి గుజరాత్ రాష్ట్రం లోని హేమచంద్రాచార్య నార్త్ గుజరా త్ యూనివర్సిటీ, పటాన్లో ఈనెల 8 నంచి 14వతేదీ వరకు జరిగే జాతీయ సమైక్యతా శిబిరంలో పాల్గొం టారన్నారు. దీంతో బుధవారం కళాశాలలో విద్యార్థిదనుష్ను ప్రిన్సిపల్ తోపాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గోపాల్నాయక్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం అబినందించారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు విద్యార్థి ఎంపిక



**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ హాకీ పోటీలకు జీవన్ జ్యోతి పాఠశాల విద్యార్థి ఎస్. విక్కి ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజిత పేర్కొన్నారు. గతనెల 23న అనంతపురంలోని ఆర్డీటీ స్టేడియంలో 'స్కూల్ గేమ్స్ హాకీ పోటీలలో ప్రతిభ కనబరచి ఈనెల8వతేదీ నుంచి 10వతేదీ వరకు స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో అనకాపల్లిజిల్లా సక్కలపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో అనంతపురంజిల్లా జట్టు తరపున పాల్గొంటారన్నారు. ఈ విద్యార్థిని హెడ్ మిస్సెస్ తో పాటు ఉపాధ్యాయులు బుధవారం అబినందించారు.

## ట్రాఫిక్ నిబంధనలు నిరంతరం అమలు చేస్తాం..

**-రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్**



**రామగిరి మేజర్ న్యూస్:** ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలు మరియు నిబంధనలను నిరంతరం అమలు చేస్తామని రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం రోడ్డు భద్రత నియమాలు బాధ్యతా యుతమైన ప్రవర్తనపై డ్రైవర్లు పాదచారులు సైక్లిస్టులకు అవగాహన కల్పించారు. ఇటీవల భారీ వర్షాల కారణంగా సంభవించే ప్రమాదాలను తగ్గించడానికి అందరికీ సురక్షితంగా ఉండేలా మా బృందం శ్రద్ధగా పనిచేస్తుందని ఎస్ఐ సుధాకర్ యాదవ్ ప్రజలకు తెలియజేశారు. అలాగే రహదారి భద్రతను నిర్వహించడానికి మేమందరం కట్టుబడి ఉన్నామని భద్రతను మరింత మెరుగుపరచడానికి మేము ఇలాంటి చర్యలను అమలు చేయడం కొనసాగిస్తామని ఎస్సై సుధాకర్ యాదవ్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## టీటీడీ చైర్మన్‌ను కలిసిన ఎంపి బికే పార్థ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బిఆర్ నాయుడుని బుధవారం హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి అభివృద్ధిపై అనేక విషయాలను చర్చించినట్లు తెలిసింది. ఆయనతో పాటు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల్లో గ్రామ సభలు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండలంలోని అన్ని పంచాయతీల్లో ఎంపీడీవో అంజనప్ప ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కరువు నివారణ కార్యక్రమంలో భాగంగా నంబులపూలకుంట మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. అందులో వేతనదారులకు భరోసా, వారి యొక్క హక్కులు, బాధ్యతలు, వారికి కావలసిన పనుల కల్పన, ఫార్ పాండ్స్, అమృత సరోవర్, రూఫ్ వాటర్, రింగ్ ట్రెంచ్, ప్లాంటేషన్ తదితర విషయాలు చర్చించినట్లు పేర్కొ న్నారు. అవసరమైన పనులు గ్రామసభ లో నమోదు చేయాలని తెలుపడమైనది. ఇందులో సచివాలయ సిబ్బంది, ఏపీఓ చంద్రశేఖర్ ఉపాధి సిబ్బంది, వేతనదారులు, మహిళా సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి వినియోగదారుల ఎన్నికల ఓటర్ జాబితా విడుదల

**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** బుక్కపట్నం మండలం కేంద్రంలోని తాసిల్దార్ కార్యాల యంలో బుధవారం బుక్కపట్నం, మారాల, గునిపల్లి, అగ్రహారం గ్రామముల లోని సాగు నీటి వినియోగదారుల సంఘం ఎన్నికల ఓటర్ల జాబితా ప్రచురించడమైనది ఏమైనా అభ్యంతరాలు ఉన్నా , చేర్పులు మార్పులు ఉన్న యెడల తహశిల్దార్ కార్యాలయంలో తెలియపరచాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు



# స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణకు తరలిరండి

## - వడ్డెర సంఘం నాయకులు



మడకశిర, మేజర్ న్యూస్: స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణకు వడ్డెర కులస్తులు తరలిరావాలని వడ్డెర సంఘం నాయకులు తెలిపారు. స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి వసతి గృహంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, కదిరి పట్టణంలో వచ్చే ఆదివారం వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని ఆ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వడ్డెర కులస్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున వడ్డెర కులస్తులు హాజరవుతారన్నారు. నియోజకవర్గంలోని వడ్డెర కులస్తులు తరలివచ్చి ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు, మున్సిపల్ కాంట్రాక్టర్ అక్కంపల్లి బాబన్న, మాజీ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు వడ్డే రఘురాం, తెదేపా క్లస్టర్ ఇంచార్జ్ మాలేరొప్పం నాగరాజు, బూత్ ఇంచార్జి రాజు, భాజపా నాయకుడు సుబ్బారాయుడు, వైకాపా నాయకుడు దేవరాజు, టీవీ 5 విలేకరి హరీష్, ఆంధ్రప్రభ విలేఖరి నాగరాజు, ఎల్ఐసి రామచంద్ర, డీలర్ అంజమ్మలు పాల్గొన్నారు.

# రహదారి కోసం విరాళం..

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి మండల పరిధిలోని సుబ్బరాయునిపల్లి అక్కమ్మ గార్ల దేవాలయం వద్ద రహదారి కోసం లక్షల నూట పదహారులు విరాళాన్ని అందజేశారు. ఇదే మండలంలోని కప్పలబండ, గ్రామానికి చెందిన నారాయణస్వామి తన మనవడు దుర్విన్ పేరుమీద ఈ విరాళాన్ని అందజేసినట్లు సుబ్బరాయన పల్లి అటవీ ప్రాంతంలో ఉన్న అక్కదేవత ల రహదారి కోసం ఈ విరాళాన్ని అందజేసినట్లు వారు తెలిపారు. ఈ విరాళాన్ని గుడి నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా కుండ్ల నారాయణస్వామి, పార్వతమ్మ, శ్రీధర ,జమున. అక్కదేవతల గుడి నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సైనికుడు మహానంద, మేకల రాజప్ప, ముద్దల ఈశ్వరప్ప. సుందర్ రాజు. నారాయణప్ప. బొమ్మయ్య. పూజారి చినరాయుడు. రాంబాబు కుండ్ల గోవిందు ముద్దల శంకరప్ప. ముద్దుల కేశవ. మల్లారసు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల తాగునీటి సమస్యకు పరిష్కారం

# తాగునీటి ప్లాంట్ ఏర్పాటు చేసిన ముత్తూట్ ఫైనాన్స్ సంస్థ

**మడకశిర,మేజర్ న్యూస్:**స్థానిక పట్టణం పరిధిలోని వెనుకబడిన తరగతుల సమీకృత బాలికల వసతి గృహమునకు 500 లీటర్ల తాగునీటి ప్లాంట్ ను ముత్తూట్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ రిజర్వ్ బ్యాంక్ రీజనల్ డైరెక్టర్ స్వామి, ప్రముఖ న్యాయవాది జయ ప్రతాపరెడ్డి హాజరయ్యారు. తొలుతగా కార్యక్రమంలో భాగంగా పూజా కార్యక్రమాలు వారు నిర్వహించారు. అనంతరం కార్యక్రమం లో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ హెబ్జి బా మాట్లాడుతూ, బాలికల వసతి గృహంలో తాగునీటి సమస్యతో విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, ఈ సమస్యకు పరిష్కారం దిశగా ముత్తూట్ ఫైనాన్స్ సంస్థ వారు ముందుకు వచ్చి తాగునీటి ప్లాంట్ ను ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. తాగునీటి సమస్యను తీర్చిన ముత్తూట్ ఫైనాన్స్ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు అని ప్రిన్సిపాల్ హెబ్జిబా తెలిపారు. అనంతరం మడకశిర ముత్తూట్ ఫైనాన్స్ మేనేజర్ దినేష్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ముత్తూట్ ఫైనాన్స్ సంస్థ సి ఎస్ ఆర్ ఫండ్స్ కింద వివిధ పాఠశాలలకు, వసతి గృహాలకు తమ వంతు సాయంగా వివిధ కార్యక్రమాలపై సమస్యలు ఉన్న పాఠశాలలు గాని, వసతి గృహాలలో



కానీ, నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువులకు ఇబ్బందిగా ఉన్న విద్యార్థులకు ఈ సి ఎస్ ఆర్ ఫండ్స్ ను కేటాయిస్తామన్నారు. అతిథులుగా విచ్చేసిన రిటైర్డ్ రిజర్వ్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ స్వామి, ప్రముఖ న్యాయవాది జయ ప్రతాపరెడ్డి, ముత్తూట్ ఫైనాన్స్ సంస్థ మేనేజర్ దినేష్ కు ప్రిన్సిపాల్ హేబ్జీభా, ఇంచార్జ్ ప్రిన్సిపల్ రమ్యశ్రీ శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ రిజర్వ్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ స్వామి, న్యాయవాది జయ ప్రతాపరెడ్డి, ప్రిన్సిపాల్ హేబ్జీబా, ఇంచార్జ్ ప్రిన్సిపల్ రమ్యశ్రీ, పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, బోధ నేతర సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట వ్యవసాయ సేవలు : ఏవో

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండలంలోని మరికొమ్మదిన్నె లోని నేరేడు చెరువుపల్లి , ఎన్ పి కుంట. 1 ఆర్ ఎస్ కే పరిధిలోని పల్లెలలో వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని నూతన పద్ధతులను అవలంబిస్తూ తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడి పొందాలని పండించిన వ్యవసాయ ఉత్ప త్తులను విలువ జోడింపు ద్వారా మంచి మార్కెటింగ్ ఆదాయాన్ని పొందాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, అనుబంధ శాఖలు నిర్వహిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని శాస్త్రవేత్తల యొక్క సూచనలు సలహాలు పాటించి వివిధ పంటలపై రెట్టింపు ఆదాయాన్ని పొంది వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొలం సందర్శనలో భాగంగా రైతులు సాగుచేసిన వేరుశనగ, వరి, కంది పంట పొలాలను సందర్శించి పంటకు ఆశించే చీడపీడలు, తెగుళ్ల గురించి క్లుప్తంగా తగు సూచనలు ఇవ్వడం జరిగింది. రైతులు తమ భూములకు సంబంధించి భూసార పరీక్షలు చేసుకోవాలి, దాని ఆధారంగా ఎరువులు వేసుకోవాలని వివరించారు. అలాగే నేల ఆరో గ్యాన్ని కాపాడుకోవడం, సేంద్రియ



ఎరువు వాడకం,విత్తన శుద్ధి చేసుకోవడం, ట్రైకోడెర్మా వాడకం న్యానో యూరియా న్యానో డిఏపి పై అవగాహన కల్పించడం, వ్యవసాయ యాంత్రీకరణ వాడకం, భూ సంరక్షణ పద్ధతులు పాటించడం, ఫామ్ పాండ్, ఇంకుడు గుంతలు నిర్మించడం, బోర్వెల్ రీఛార్జ్ పిట్స్ ఏర్పాటు చేసుకోవడం, పొలం గట్లు నిర్మించుకోవడం,డ్రిప్ , స్ప్రింక్లర్స్ కావాల్సిన రైతులు మీ రైతు సేవ కేంద్రం లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని వివరించారు. అలాగే రబి లో సాగు చేసే పంటలకు తప్పకుండా పంటల బీమా చేయించుకోవాలి వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి లోకేశ్వర్ రెడ్డి తో పాటు ప్రత్యూష, యుగంధర్, వెటర్నరీ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు అరికడదాం..

## - గ్రామ కమిటీలు ఏర్పాటు



తనకల్లు, మేజర్ న్యూస్: గ్రామస్థాయిలో అందరి సహకారంతో బాల్య వివాహాలు అరికడదామని ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని గేమే నాయక్ తండా, మల్లీ రెడ్డిపల్లి గ్రామ పంచాయతీలలో బాల్య వివాహాల అరికట్టేందుకు గ్రామ కమిటీలు సర్పంచులు కాంతమ్మ, శైలజ ల ఆధ్వర్యంలో కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ గ్రామ కమిటీ చైర్మన్ లుగా సర్పంచులు, కన్వీనర్ గా మహిళా పోలీసులు, వాళ్ళతోపాటు గ్రామ కార్యదర్శి వీఆర్వో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఏఎన్ ఎం, అంగన్వాడి కార్యకర్త గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్, మహిళా సంఘం సభ్యులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఇలా తొమ్మిది మంది సభ్యులతో ఒక కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ సభ్యులు గ్రామాలలోని బాలికలకు, వారి తల్లిదండ్రులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించడంతో పాటు అరికట్టేందుకు అందరూ సహకరించాలని తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన వాడి, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జీతాల కోసం నోడల్ అధికారికి వినతి

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మూడు నెలల నుండి జీతాలు రాక కుటుంబ పోషణ కష్టతరమైందని 104 సిబ్బంది నోడల్ అధికారికి విన్నవించుకున్నారు. ఈ మేరకు శ్రీసత్య సాయి జిల్లా 104 సిబ్బంది ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం నోడల్ ఆఫీసర్ కి బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి 3 నెలలు నుండి వేతనాలు అందలేదని, దాంతో కుటుంబాలను పోషించటం కష్టతరమవుతుందని వాపోయారు.104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము 50 వేలు రూపాయల ఖర్చు తో నిర్వహించి ప్రజా దనము వృధాకాకుండా చూడాలని, 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ మరియు డి.ఈ.ఓ కు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని, అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి. యఫ్ తిరిగి చెల్లించాలని ,74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలని ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలని ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విదంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో 104 సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ బాబు, డ్రైవర్ లు నరేష్, డి.ఇ.ఓ లక్షిపతి, అబ్దుల్ ,నరసిం హులు, బాబా బుడెన్,పీజీ. సాయి కుమార్, అక్కులప్ప.పాల్గొన్నారు.



# పంటల బీమా పథకంను సద్వినియోగం చేసుకోవాలి..

**– జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో రబి సీజన్ కు సంబంధించి ఉద్యాన పంటల పరంగా టమోట పంటను ఇన్సూరెన్సు (పంటల భీమా) పథకంలో ప్రభుత్వం గుర్తించడం జరిగిందనీ, టమోట పంట ఇన్సూరెన్సు (పంటల భీమా) పథకంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లాలో టమోటా పంటను భీమా చేసే సదుపాయం ఇఫ్కో-టోక్యో అనే కంపెనీ ఇవ్వడం జరిగిందని,ఒక ఎకరాకి కంపెనీ వారు 32,000 రూపాయలు వరకు పంటను భీమా చేయడం జరుగుతుందన్నారు. దీనికి గాను 10% అనగా రూ.3200 వరకు ఒక ఎకరాకి భీమా ప్రీమియం రూపంలో కంపెనీ వసూలు చేసుకుంటుందన్నారు. ఇందులో రూ.800 వరకు కేంద్ర ప్రభుత్వం, రూ.800 వరకు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని, రూ.1600 రైతు ప్రీమియం భరించాలన్నారు. ఈ పథకం లో చేరడానికి అర్హతలు:-1. బ్యాంకులు/పాక్స్ మొదలగు సంస్థల నుంచి రుణ గ్రహిత రైతులు 1 అక్టోబరు నుంచి 15 డిసెంబర్ మధ్యలో రుణ సదుపాయం పొందితే బ్యాంకుల ద్వారానే ఇన్సూరెన్స్ చేయబడును. 2. బ్యాంకులో రుణాలు తీసుకోని రైతులు, వారే సొంతంగా భీమా చేసుకోవాలనుకుంటే వారు 15 డిసెంబర్ లో పల కామన్ సర్వీస్ సెంటర్ (సి ఎస్ సి) లేదా బ్యాంకుల ద్వారా లేదా రైతులే సొంతంగా నేషనల్ క్రాఫ్ ఇన్సూరెన్స్ పోర్టల్ (ఎన్సీఐపి) వెబ్ పోర్టల్ నందు నమోదు చేసుకోవలెను. (శ్రీ సత్య సాయి జిల్లాకు సి ఎస్ సి (కామన్ సర్వీస్ సెంటర్) డీఎం, జి పాండురంగారావు వారిని సెల్:- 7989690495 నెంబరు నందు , మెయిల్ ఐడి gpr1726decm@gmail.com నందు సంప్రదించగలరు. ఒకవేళ ఎవరైనా రైతులు బ్యాంకుల ద్వారా లేదా సొంతంగా భీమా సౌకర్యం పొంది తర్వాతి రోజుల్లో వారి పంటకు భీమా సౌకర్యం అక్కర్లేదు అని భావించినట్లయితే, అట్టి వారు15 డిసెంబర్ 2024 కంటే ఏడు (7) పని దినాల లోపల రద్దు చేసుకుంటే వారు కట్టిన ప్రీమియం వెనక్కి ఇవ్వబడును. అలాగే రైతులు భీమా చేయదలచుకున్న పంటను మార్చుకోవాలంటే 15 డిసెంబర్ 2024 కంటే కనీసం రెండు రోజుల ముందరనే దరఖాస్తు చేసుకోవాలి. అప్పుడు కొత్త పంటకు కావలసిన అధిక ప్రీమియం ఉంటే రైతుల దగ్గర స్వీకరించబడును మరియు కొత్త పంటకు ప్రీమియం తక్కువ అయితే ముందు కట్టిన ప్రీమియం నుంచి తగిన సొమ్మును మినహాయించి మిగిలిన సొమ్మును రైతులకే వెనక్కి ఇవ్వబడును.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పెంపొందుతుంది

## – ప్రతి ఒక్కరు ఆట విడుపుగా క్రీడల్లో పాల్గొనాలి – డీఎస్పీ శ్రీనివాసులు





**ధర్మవరం మేజర్ న్యూస్:** క్రీడల ద్వారా ప్రతి వ్యక్తిలో మానసిక ఉల్లాసం పెంపొందడంతోపాటు ఒక ఆటవిడుపుగా తీసుకోవాలని ధర్మవరం డీఎస్పీ శ్రీనివాసులు పేర్కొన్నారు. చేనేత ప్రముఖులు, టీడీపీ నాయకులు సంధారాఘవ, ఆయన సోదరుడు సందారవీంద్ర ఆర్థిక సహాయసహకారాలతో ప్రెం డ్లీ క్రికెట్మ్యాచ్ను బుధవారం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి మ ఖ్యఅతిథులుగా డీఎస్పీతో పాటు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య హాజరయ్యారు. బుధవారం రెండు మ్యాచ్లు నిర్వహించగా ఉదయం జరిగిన క్రికెట్ పోటీలలో ప్రెస్ వెర్సెస్ పోలీసు జట్లు తలపడ్డాయి. ఇందులో మొదట బ్యాటింగ్ దిగిన పోలీస్జట్టు 155 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ కు దిగిన ప్రెస్ జట్టు 94 పరుగులకే ఆల్ ఔట్ అయి 0ది. పోలీసు జట్టుతర పున వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ 65 పరుగులు సాదించి మ్యాన్అఫ్ ది మ్యాచ్ అందుకున్నారు. మధ్యాహ్నం జరిగిన మున్సిపల్ సిబ్బంది వర్సెస్ సంధారాఘవ జట్టు మధ్య మ్యాచ్ జరిగింది. ఇందులో మొదట బ్యాటింగ్ చేసిన మున్సిపల్ టీం 99 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ దిగిన సందారాఘవ టీం 100 పరుగులు సాదించి విజయాన్ని అందుకుంది. క్రికెట్ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులందరికి సందారాఘవ ప్రత్యేక డ్రస్ కోడ్ ను ఏర్పాటుచేయడంతో మైదానంలో క్రీడాకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో టీడీపీపట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్, జింకా పురుషోత్తం, చందు, పూజారి జనార్దన్, విశ్వనాథ్ తోపాటు క్రికెట్ కార్యనిర్వాహకులు భరత్, అన్నం సాయినాథ్, ఫయాజ్ పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్లో విజయవంతం చేయడంలో కీలక పాత్ర వహించిన భరత్, అన్నంసాయినాథ్, ఫయాజ్ లను సంధా రాఘవ అభినందించారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

# కంచి సముద్రం గ్రామంలో 'పొలం పిలుస్తోంది'



లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కంచి సముద్రం పంచాయతీ బసవన్న పల్లి గ్రామం , మైదుగోళం గ్రామాల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు డి ఆర్ సి ఏ డి ఏ సనావుల్ల పాల్గొనడం జరిగింది. ఏడిఏ సనావుల్లా మాట్లాడుతూ కంది, వరి, మొక్కజొన్న పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులు ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు వివరించడం జరిగినది. ముఖ్యంగా రైతులు వరి నాట్లు వేసుకునేటప్పుడు వరి నారును మొదలు భాగాన్ని తుంచి నాటుకోవాలని ఇలా నాటుకోవడం వలన కాండంతొలుచు పురుగు యొక్క గుడ్లను నాశనం చేయవచ్చని, మరియు నారు విత్తన శుద్ధి, కాలి బాటలు వల్ల ఉపయోగము, జింక్ సల్ఫేట్ ఉపయోగల గురించి తెలియజేశారు. అలాగే కంది పంట లో మొక్కల శాంద్రత పాటించాలని, ఎక్కువగా వున్నా మొక్కలను మొదటిలోనే తొలగించాలని తెలియచేశారు. ఈ సమావేశంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి డి శ్రీలత మాట్లాడుతూ రబి క్రాప్ ఇన్సూరెన్స్ గురించి రైతులకు వివరించడం జరిగినది. అలాగే వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాల గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ శాఖ అధికారి చంద్రమోహన్ రెడ్డి వారి శాఖల అమలవుతున్న పథకాల గురించి రైతులకు వివరించారు. అలాగే ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ ఉద్యాన శాఖలో అమలవుతున్న పథకాల గురించి అలాగే కొత్తగా నాటిన పండ్ల మొక్కలకు రాయితీ వివరాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్సి ఏఈఓ లక్ష్మీనారాయణ రైతు సేవ కేంద్రం సిబ్బంది పార్థసారథి, హరి, ప్రజా ప్రతినిధులు. రైతులు పాల్గొన్నారు.

# హెరిటేజ్ మిల్క్ డెయిరీ ప్రారంభం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలో త్యాగరాజు నగర్ ఆటో స్టాండ్ సమీపాన హెరిటేజ్ మిల్క్ డైరీని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత నాయకులు డాక్టర్ సురేంద్ర బుధవారం ప్రారంభించారు. హెరిటేజ్ మిల్క్ డైరీ యజమాని నాగరాజు ఆహ్వానం మేరకు డాక్టర్ సురేంద్ర విచ్చేసి హెరిటేజ్ డైరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ హెరిటేజ్ కు సంబంధించిన పాలు, పెరుగు, మజ్జిగ, పన్నీర్, ఐస్ క్రీమ్లు డైరీలో అందుబాటులో ఉండడం ఈ కాలనీ వాసులకు ఎంతో సౌకర్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఏ బాలాజీ, కాలనీవాసులు ఇన్చార్జి శిగరం వెంకట రమణ, బాబు, మిల్లు బద్రి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నందమూరి అభిమానులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులపై పని ఒత్తిడి తగ్గించాలి..

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయులపై ప్రభుత్వం పని ఒత్తిడి పెంచడం భావ్యం కాదని అదనపు పనులు తగ్గించాలని జిల్లా వైయస్సార్ ఉపాధ్యాయుల అసోసియేషన్ అధ్యక్షుడు పి.వి. రమణారెడ్డి, నాయకులు సుబ్బారెడ్డి, మధుసూదన్ రెడ్డి, వాసు, చిదాంబర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ పర్మనెంట్ ఐడి నెంబర్(అపార్) నమోదు చేయాలని ఉపాధ్యాయులపై ప్రభుత్వం ప్రభుత్వం ఒత్తిడి పెట్టిందన్నారు. ఆధార్లో ఒక రకంగా విద్యార్థుల రిజిస్టర్లో ఇంకొక రకంగా నమోదు కావడంతో వాటిని ఎప్పటికప్పుడు పంపలేక పోతున్నామన్నారు. వీటి నమోదుకు అవసరమైన ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. దీంతో ఉపాధ్యాయులు మానసిక ఒత్తిడికి గురవుతూ ఉన్నారని పలు యాప్ ల నుంచి ఉపాధ్యాయులను విముక్తి చేయాలని వారు కోరారు. అలాగే ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న మధ్యంతర భృతిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వీలైనంత త్వరగా వేతన, సవరణ, అమలు అయ్యే లోగా మధ్యంతర భృతి తో పాటు పెండింగ్ లో ఉన్న కరువు బత్యం బకాయిలను వెంటనే విడుదల చేయాలని అలాగే చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న పిఆర్ సి బకాయిలు, ఆర్జిత సెలవుల బకాయిలు విడుదల చేసి ఉపాధ్యాయుల నమ్మకాన్ని వమ్మొ చేయకుండా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ అపార్ పనిచేయడంలో ఉపాధ్యాయులు ఒత్తిడికి గురవుతున్నారని దీనిని మరింత సరళీకృతం చేయాలని వారు కోరారు.

# ఛలో ఢిల్లీ పార్లమెంట్ మార్చ్ జయప్రదం చేయండి

**- పిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అధిక ధరలు తగ్గించాలని పేదరికం నిర్మూలించాలని కోరుతూ రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ, ఆర్ ఎస్ పి, పి ఎస్ యు విద్యార్థి సంఘం సెంట్రల్ కమిటీల ఆధ్వర్యంలో నవంబర్ 28వ తేది దేశ రాజధాని ఢిల్లీలో జరుగు పార్లమెంటు మార్చ్ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరుతూ ధర్మవరం పట్టణంలోని ఐటిఐ కళాశాల నందు పోస్టర్ విడుదల చేయడం జరిగింది. అనంతరం మంజుల నరేంద్ర మాట్లాడుతూ 2014లో మేకింగ్ ఇండియా మేడ్ ఇన్ ఇండియా అని చెప్పి దేశంలో బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం కోటి ఉద్యోగాలు కల్పించి పేదరికానీ నిర్మూలన చేస్తామని, పేదలకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇవ్వడం జరిగింది అన్నారు. కానీ అమలు కాకపోవడం దారుణమని తెలిపారు. అధికారం చేపట్టిన 10సంవత్సరాలు పూర్తి అయినా ఉద్యోగ కల్పనకోసం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు చేయకపోగా వున్న ప్రభుత్వ రంగ సంస్థను ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పి లక్షలాది మంది ఉద్యోగులను రోడ్డున పడే విధంగా చేయడం అన్యాయం అన్నారు. ప్రభుత్వ లెక్కల గణాంకాల ప్రకారం దేశంలో గతంలో ఎన్నడూ లేనంతగా 23.7 శాతము నిరుద్యోగులు ఉన్నారని తెలిపారు. వీటి పైన స్పందించాల్సిన మోడీ ప్రభుత్వం నోరు మెదపకపోవడం దారుణ అన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా వివిధ పరిశ్రమల అభివృద్ధి కోసం గాని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పనకు కానీ కేంద్ర బడ్జెట్ లో తగిన నిధులు కేటాయించకపోవడం అన్యాయం అన్నారు. దీని వలన ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగ యువకులు తప్పుదోవ పట్టి అనేక అసాంఘిక కార్యక్రమాలకు బానిసలు అవుతూ తమ యొక్క జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం ధరల నియంత్రణ కోసం పేదరిక నిర్మూలన కోసం జరుగు పార్లమెంట్ మార్చ్ కార్యక్రమంలో నిరుద్యోగ యువత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగ సాయి, ఉదయ్, అభిషేక్ సాయి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# 8న పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా




**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని గుట్టకిందపల్లి వద్ద గల పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 8న జాబ్మేళా నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ సురేశ్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణలు బుధవారం ఒకప్రకటనలో పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాను రెండు కంపెనీ ప్రతినిధులు నిర్వహిస్తున్నారన్నారు. కావున 10, ఇంటర్, డిప్లమా, డిగ్రీ, పీజీ పూర్తి చేసి 18 సంవత్సరాలు నుండి 30 సంవత్సరాలు లోపు ఉన్న వారు అర్హులన్నారు. వీరికి నెలకు రూ15వేలనుండి రూ.25వేల వరకు జీతం ఉంటుందన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన వారు అనంతపురం, బెంగుళూర్లో ఉద్యోగంచేయాల్సి ఉం టుంది, ఈ జాబ్మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు ఆధార్కార్డు, విద్యార్హత సర్టిఫికెట్లు తీసుకుని ఉదయం 9గంటలకు హాజరు కావాలన్నారు.మరిన్ని వివరాలకు 9182288465 నెంబర్కు సంప్రదించాలన్నారు.

# విద్యుత్ షాక్‌కు గురై వృద్ధురాలికి గాయాలు



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని సాయినగర్‌కు చెందినలక్ష్మమ్మ ప్రమాదవ శాత్తు విద్యుత్‌షాక్‌కు గురై తీవ్రంగా గాయపడింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు లక్ష్మమ్మ అకుకూరల్ వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుం టోంది. అయితే రంగా సినీకాంప్లెక్స్ సమీపంలో డీపీ వద్ద మూత్రవిసర్జన చేస్తుం డగా ప్రమాదవ శాత్తు విద్యుల్షాక్కు గురైంది. దీంతో గమనించి స్థానికులు,కుటు ంబసభ్యులు ప్రభుత్వాస్పత్రికి చికిత్స కోసం తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం లక్ష్మమ్మను అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

# క్షతగాత్రుడిని పరామర్శించిన తెదేపా నాయకులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని వాళ్లు కాలనీ లలో ఉన్న పలువురు పెళ్ళికి వెళ్తు మంగళ వారం రోడ్డు ప్రమాదానికి గురి అయ్యా రు. ఈ సందర్భంగా గాయాలు అయ్యి, చికిత్స చేయించు కున్న అనంతరం ఇంటికి వచ్చిన మల్లిని బుధవారం తెదేపా నాయకులు పరామర్శిం చారు. హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్శి నీరుగంటి చంద్రా, పట్టణ అధ్యక్షులు వడ్డి సూరి, నాయకులు గీతానగర్‌లో మల్లీ ఇంటికి వెళ్ళి తన యోగ క్షేమాలు తెలుసుకొని, మంత్రి సవితమ్మతో ఫోన్లో మాట్లాడించారు. ఆరోగ్యం బాగా చుసుకోవాలని, త్వరతగతిన మల్లి యదాస్థాయికి రావాలని, ఆరోగ్య పరమైన ఏ అవసరం ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, అత్యవసరం ఐతే వెంటనే తమ నాయకులను సంప్రదించాలని, దేవుడి దయవల్ల పెద్ద గండం నుండి బయట పడ్డావంటే ఆ దేవుడి దయ, మీ తల్లిదండ్రుల ఆశీశులేననీ మల్లితో అన్నారు, ఎ ఆలోచనలు చేయకుండా పూర్తి ఆరోగ్యవంతుడిగ త్వరగా కోలుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ సోము, డిఆర్ నాగరాజు, మాజి ఏంపిటిసి ప్రభాకర్, ఈశ్వర్ రెడ్డి, మంచాల రామకృష్ణ తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా ఇండియా ఓబయ్య 16వ వర్ధంతి



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఎమ్మెల్సీ, స్వర్గీయ ఇండియా ఓబయా 16వ వర్ధంతి వేడుక కార్యక్రమాన్ని మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. వైసీపీ మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి స్వగృహంలో ఏర్పాటు చేసిన ఇండియా/ఓబయ్య వర్ధంతి వేడుకల్లో పలువురు మాట్లాడుతూ ఆయన తాలూకా సమితి అధ్యక్షులుగా, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులుగా, ఎమ్మెల్సీగా స్వాతంత్ర సమరయోధుడిగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ, పేదలకు సహాయం చేసిన సందర్భాలు ఉన్నాయన్నారు.

మండల కేంద్రంలోని కుందుర్పి దేవాలయంలో విగ్రహాలు చోరీ జరిగిన సమయంలో కూడా వాటిని తిరిగి తేప్పించడంలో కీలకపాత్ర పోషించిన ఇండియా ఓబయ్య సేవలు మరువలేవని కొనియాడారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు ఉంచి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాధాస్వామి, సర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి, ఎంపీటీసీ గంగమ్మ హనుమంతరాయుడు, వైయస్సార్సిపి సీనియర్ నాయకులు, పెద్దఓబులేష్ అతావుల్లా, వార్డ్ మెంబర్ మంజునాథ్, కురుబ లక్ష్మణమూర్తి, రేవన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి..
# మంత్రి వర్యా.. తమ శాఖ అవినీతిమయమని తెలుసుకో..

**-ఉపాధి హామీ పనుల్లో అవినీతి, అవకతవకలు తుడుచుకో**
**-మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తమ శాఖ పరిధిలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పూర్తి అవకతవకలు, అవినీతి మరకల్లో కూరుకుపోయిన సత్యాన్ని గమనించకుండా దళిత మహిళ, రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత పట్ల, ఆమె శాఖ పట్ల బాధ్యతారహితంగా వాక్యలు చేయడం దురదృష్టకరమని, దళిత సమాజాన్ని కించపర్చడమేనని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.రాజు ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజు పోరాట సమితి ప్రతినిధులతో కలిసి బుధవారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, ఆమెకు సబందించి హోం శాఖ ను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కించపరిచే విధంగా, బహిరంగ వేదికపై మాట్లాడటం సరికాదని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. తమరేమో తమ శాఖను ఉద్ధరించినట్టు, అక్కడ ఉపాధి హామీ పనుల్లో అవినీతి అక్రమాలు జరగనట్లు మాట్లాడితే సరిపోతుందా అని విమర్శించారు.తమరి వ్యాఖ్యలు దళిత జాతి పట్ల వివక్ష చూపడం, అవమానించడం కాదా అని ఈ సందర్భంగా ఆక్రోశం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో హోం శాఖ పనితీరు అధ్వానంగా ఉందని మాట్లాడే ముందు, తమరి శాఖ పరిధిలోని ఉపాధి హామీ పనుల్లో భారీ అవినీతి అక్రమాలను ప్రక్షాళన చేయాల్సి ఉందన్న విషయం గమనించాలని సూచించారు. రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలోని ఉపాధి పనుల్లో రూ.కోట్లల్లో అవినీతి జరిగినట్లు సామాజిక తనిఖీ బృందం గుర్తిస్తే ప్రజా వేదిక అధికారులు తూతూ మంత్రంగా రికవరీకి ఆదేశించి చేతులు దులుపుకోవడంలో ఆంతర్యం ఏమిటని, ఉపాధి అధికారులు, సిబ్బందిని వెనుకే సుకురావడం కాదా అని, ఇలాంటి చర్యలు తమ చేతకానితనానికి నిదర్శనం కాదా అని నిలదీశారు. తమలోని తప్పులు తెలుసుకోకుండా, ఎదుటి వారిలో ఉన్న తప్పులు వెతకడం తమ స్థాయికి సరిపోదన్నారు. తమకు దమ్ముంటే ఉపాధి హామీ పనుల్లో పక్కదారి పట్టిన కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనాన్ని వెలికి తీయాలని సవాల్ విసురుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర కేబినెట్ పనితీరులో ఎవైనా అభ్యంతరాలు ఉంటే ముఖ్యమంత్రితో అంతర్గతంగా సమీక్షించుకోవాలని, అలా కాకుండా రాష్ట్ర దళిత మహిళ మంత్రి అన్న విచక్షణ లేకుండా, ప్రతిపక్షాలకు అవకాశం కల్గించే విధంగా అర్థరహితంగా మాట్లాడటం తమ హోదాకు తగదని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు డివిజన్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కౌకుంట్ల రవి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రాయంపల్లి వెంకటేష్, జిల్లా అధికార ప్రతినిధి వెలిగొండ ఒబన్న, పార్లమెంట్ డివిజన్ అధ్యక్షులు మీనుగా రామాంజనేయులు, తాలూకా అధ్యక్షులు రాంపురం చేన్నప్ప, తాలూకా ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల సురేష్, మండల అధ్యక్షులు మారెన్న, మళ్ళప్ప తదితురులు పాల్గొన్నారు.

# మద్దిలేటి మరణం
# సంఘానికి తీరని లోటు

**-విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న**

**కూడేరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా మరుగుజ్జుల సంఘం నాయకుడిగ వికలాంగుల సంఘాలలో వికలాంగులతో మమేకమై వారి హక్కుల కోసం ఎన్నో పోరాటాలు, ధర్నాలు ఎన్నో ఉద్యమాలలో చురుకుగా ముందుండి కార్యక్రమాల్ని దిగ్విజయం చేసే వారిని ప్రతి కార్యక్రమాల్లో పాల్గొనే వాడని మద్దిలేటిని గుర్తు చేసుకుంటూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగతో కలిసి దిగిన ఫోటోతో గుర్తుగా తెలియజేస్తూ ఆయన లేని లోటును చింతిస్తూ ఎమ్మార్పీఎస్, విహెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్న తరపున వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా రాష్ట్ర కమిటీల తరపున మద్దిలేటి కుటుం బానికి ప్రగాఢ సాను భూతిని తెలియ జేస్తున్నట్లు ఓ పెద్దన్న, విహెచ్పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి విలే కరులకు తెలియజేశారు.


మందకృష్ణ మాదిగతో మద్దిలేటి (ఫైల్ ఫోటో)

# కిమ్స్ సవీరా ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

- ఊపిరితిత్తుల్లో పేరుకుపోయిన రక్తం!
- దగ్గుతుంటే నోట్లోంచి రక్తం
- మూడు నెలలుగా తీవ్రమైన ఆయాసం
- అనంతపురంలో తొలిసారిగా ఈ సమస్యకు చికిత్స
- పగిలిన రక్తనాళాలను అతికించిన కిమ్స్ సవీరా వైద్యులు
- ఆరోగ్యశ్రీ పథకంలో పూర్తి ఉచితంగా చికిత్స




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** గత మూడు నెలలుగా తీవ్రంగా ఆయాసంతో బాధపడుతూ.. ఇటీవల కొంత కాలం నుంచి దగ్గుతుంటే నోట్లోంచి రక్తం పడుతున్న 62 ఏళ్ల వ్యక్తికి అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆస్పత్రి వైద్యులు సమయానికి చికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. ఈ సమస్యను, ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ మూడే సందీప్ తెలిపారు. "ధర్మవరానికి చెందిన 62 ఏళ్ల రైతు గత మూడు నెలలుగా తీవ్రమైన ఆయాసంతో బాధపడుతున్నారు. ఆస్పత్రికి వచ్చే సమయానికి అది మరింత ఎక్కువగా ఉంది. దానికితోడు దగ్గుతుంటే నోట్లోంచి విపరీతంగా రక్తం పడుతోంది. ఈయనకు గతంలో గుండె రక్తనాళాల వ్యాధి (కరొనరీ ఆర్టెరీ డిసీజ్-సీఏడీ), క్షయ (టీబీ), హెపటైటిస్ బి లాంటి సమస్యలు ఉండేవి. ఈ సంవత్సరం జూన్ 18న ఇలాంటి సమస్యే రావడంతో ఆయనకు కుడివైపు ఊపిరితిత్తుల్లో కొంత భాగాన్ని తొలగించారు కూడా. తాజాగా ఇతడికి వచ్చిన సమస్య ఏంటో తెలుసుకోవడానికి ముందుగా సీటీ స్కాన్ చేశారు. అనంతరం లోపల రక్తం కారుతోందని తెలిసింది. అది ఎక్కడినుంచి వస్తోందో తెలుసుకునేందుకు ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్టు డాక్టర్ యశోవర్ధన్ మంగిశెట్టి ఆధ్వర్యంలో ఫ్లెక్సిబుల్ బ్రాంకోస్కోపీ పరీక్ష చేశారు. అప్పుడు ఊపిరితిత్తులకు వెళ్లే రక్తనాళాల్లో ఒకటి పగిలినట్లు గుర్తించారు. అప్పుడు బ్రాంకియల్ ఆర్టెరీ ఎంబొలైజేషన్ అనే ప్రక్రియ ద్వారా పగిలిన రక్తనాళాన్ని సరిచేశాం. ఇది చిన్నపాటి రంధ్రంతోనే చేయగల మినిమల్లీ ఇన్వేజివ్ ప్రక్రియ. ఇందులో పెద్ద కోత పెట్టాల్సిన అవసరం ఉండదు. దీనిద్వారా ఊపిరితిత్తుల్లో అసాధారణంగా పగిలిన రక్తనాళాన్ని బ్లాక్ చేయగలిగాము. ఈ చికిత్స చేసేందుకు అరగంట సమయం పట్టింది. సాధారణంగా టీబీ లేదా బాక్టీరియల్ ఇన్ఫెక్షన్, పొగ తాగడం వల్ల ఇలాంటి ఇబ్బంది వస్తుంది. ఈ రోగిలో ఇంతకుముందు ఊపిరితిత్తుల సమస్య ఉండడం వల్ల తలెత్తింది. ఈ సమస్యకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో అయితే రూ.2 లక్షల వరకు ఖర్చవుతుంది. కానీ, ఇక్కడ మాత్రం ఆరోగ్యశ్రీలోనే ఉచితంగా చేశాము. రోగికి ఇలాంటి చికిత్స చేయకుండా వదిలేస్తే, పరిస్థితి మరింత విషమించి.. ప్రాణాపాయం కూడా సంభవించేది. ఎప్పుడైనా తీవ్రంగా దగ్గు వస్తూ.. అందులో రక్తం కూడా పడితే ఊపిరితిత్తులకు వెళ్లే రక్తనాళాల్లో సమస్య ఉందని అనుమానించాలి. దానికి సరైన చికిత్స చేయకపోతే రక్తం మరింత ఎక్కువగా కారుతుంది. దీనివల్ల రక్తహీనత సంభవించడంతో పాటు, ఒక్కోసారి ఊపిరితిత్తులు కూడా పాడైపోతాయి. అప్పుడు అవి తగినంత ఆక్సిజన్‌ను శరీరానికి అందించలేవు. అందువల్ల బ్రాంకియల్ ఆర్టెరీ ఎంబొలైజేషన్ అనేది చాలా సురక్షితమైన, సమర్థమైన చికిత్స. గతంలో ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు ఏ పల్మనాలజిస్టు వద్దకు వెళ్లినా, సమస్య చాలా తీవ్రమైనదని.. అందువల్ల బెంగళూరు లేదా హైదరాబాద్ వెళ్లాలని సూచించేవారు. ఇప్పుడు అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆస్పత్రిలో ఈ తరహా చికిత్సలు చేయగల వైద్యులతో పాటు అత్యాధునిక పరికరాలు కూడా ఉన్నాయి. దానికితోడు ఆరోగ్యశ్రీలో కూడా ఈ చికిత్స చేరడంతో.. ఈ రోగికి పూర్తి ఉచితంగానే అంతా చేయగలిగాం. ఈ తరహా సమస్యలు వచ్చినవారు ఇకపై పెద్ద పెద్ద నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. కిమ్స్ సవీరా ఆస్పత్రిలో అత్యుత్తమమైన కార్డియో పల్మనరీ విభాగం ఉంది. ఇక్కడ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గుండె చికిత్సలు చేస్తారు" అని డాక్టర్ మూడే సందీప్ తెలిపారు. సరైన సమయానికి సరైన చికిత్స.. అది కూడా ఆరోగ్యశ్రీలో పూర్తి ఉచితంగా చేసి ప్రాణాలు కాపాడినందుకు డాక్టర్ మూడే సందీప్, డాక్టర్ మంగిశెట్టి యశోవర్ధన్, అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆస్పత్రి యాజమాన్యం, సిబ్బంది అందరికీ రోగి, ఆయన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# రాయలసీమ జిల్లాల అభివృద్ధి ఆకాంక్ష నెరవేర్చేందుకే పార్టీ ఆవిర్భావం

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన రాయలసీమ జిల్లాలను వెనుకబాటుతనానికి గురి చేస్తు న్న పాలకుల నిర్లక్ష్య వైఖరికి నిరసిస్తూ రాయ లసీమ జిల్లాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్న రాయ లసీమ కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవిం చిందని ఉమ్మడి సత్యసాయి జిల్లా కన్వీనర్ మల్లెల గంగాధర్ పేర్కొ న్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభిం చారు. కార్యక్రమంలో ఓబుల దేవర చెరువు, కదిరి తదితర మండలాల నుంచి ఆ పార్టీ నాయ కులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పూర్వపు కర్నూలు రాష్ట్రంగా ఆవిర్భవించి అభివృద్ధి చెందుతున్న తరుణంలో పాలకు లకు కర్నూల్ రాజ ధాని నచ్చక హైదరా బాద్ రాజధానిగా చేసి శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారం కర్నూలు రాజధాని గాని ఉండా ల్సిన సమయంలో పాలకుల అంతర్గత కుమ్ములాటలు నేప థ్యంలో హైదరా బాదును రాజధాని చేసి రాయలసీమ జిల్లాలకు తీరని అన్యాయం చేశార న్నారు. రాయలసీమ జిల్లాలకు తాగు, సాగునీరు అందించ డంలో పాలకులు పూర్తిస్థాయిలో విఫలమయ్యారని విమర్శించారు. రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రైతాంగ సమస్యల కోసం నిత్యం ఉద్యమాల రూపంలో పనిచే స్తూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యే యంగా పనిచేస్తున్నా మన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ వంతు ప్రజల మధ్యనే ఉండి వారి సమస్యల పరి ష్కారం కోసం పనిచేస్తున్నట్లు కార్య కర్తలు నాయకులు వారికి అందుబాటులో ఉండి పనిచేస్తున్నా మన్నారు.నల్లమాడలో పార్టీ కార్యాలయం ప్రారంభించడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. నల్లమాడ మండలం లో ఎంతోమంది కమ్యూనిస్టు నాయకులు గతంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడిన ఈ గడ్డని పేర్కొన్నారు. నల్లమాడ మండలం లో రైతాంగ సమస్య లు ఎన్నో ఉన్నాయని వాటి పరిష్కారం కోసం ముం దుండి పోరాటాలు నిర్వహిస్తా మన్నారు. ఈ సందర్భంగా నే మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాయకులు తెలిపారు. మండల కార్యదర్శిగా చంద్రశేఖర్ నాయుడు ను ఎంపిక చేసినట్లు వారు ప్రకటన లో తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా కార్య వర్గ సభ్యులు మున్నా ఒడిసి మండల కార్యదర్శి శ్రీనివాసులు, చంద్రశేఖర్ నాయుడు, కార్యకర్తలు నాయ కులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు తక్షణం పరిష్కరించాలి

- కలెక్టరేట్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆందోళన




**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు అందులో భాగంగా స్థానిక గణేష్ సర్కిల్ నుండి కలెక్టర్ ఆఫీస్ వద్దకు ర్యాలీ చేపట్టి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్ నామాల నాగార్జున జిల్లా ఉపాధ్యక్షులు బాబ్జాన్ బాబావలి పవన్ కుమార్ హర్ష మాట్లాడుతూ జూనియర్ కళాశాల మధ్యాహ్నం భోజనం పూన ప్రారంభించాలని పెండింగ్ ఉన్న వసతి దీవెన విద్య దీవెన విడుదల చేయాలని అదేవిధంగా డిగ్రీ, ఇంజనీరింగ్,బి-ఫార్మసీ వంటి ఉన్నత మైన విద్యలో పెండింగ్లో ఉన్నటువంటి రియంబర్స్మెంట్ దాదాపుగా 3480 కోట్లు రూపాయలు పెండింగ్ లో ఉంది నూతన ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువగళం పాదయాత్రలో నారా లోకేష్ అధికారం వస్తే నెల రోజుల్లో రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పిన ప్రస్తుత విద్యాశాఖ మంత్రి వాటి గురించి మాట్లాడడం లేదు ఇప్పటి 2024-2025 విద్య సంవత్సరం ప్రారంభమైనది 1,3,5 సెమిస్టర్ లకు పరీక్ష ఫీజులు కట్టాలని యూనివర్సిటీ నుంచి సర్క్యులర్ వచ్చింది ఇప్పటికి అయినా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ విడుదల చేయాలని గత నెలలో 28.29.30 తేదీలలో మండల ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం పిలుపునివ్వడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నేపథ్యంలో జిల్లా అధికారులకు విన్నవించుకోవడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పున ప్రారంభిస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ హామీ ఇవ్వడం జరిగింది. కావున పేద విద్యార్థుల పక్షాన విద్యార్థుల సమస్యలు పరిష్కారం కోసం ఈ సమస్యలను తక్షణ పరిష్కారం చేయాలని సంఘాల నాయకులు తెలియజేశారు.

# జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం

- అనారోగ్యంతో బాధపడుతున్న పాస్టర్లకు ఆర్థిక సాయం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలం రాచానుపల్లి గ్రామంలోని యేసు కృపా మందిరంలో జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 53వ సర్వసభ్య సమావేశం అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ రెడ్డి వారి నెహెమ్య నాగరాజు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. తొలుత అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ పాస్టర్ వి మనషే ప్రార్థించగా, దైవ సేవకులు పాటలు పాడి దేవుని నామాన్ని ఘనపరిచారు. అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్.పీ మార్కు ఆరాధన జరిగించారు. ముఖ్య ప్రసంగీకులు: రెవ. బెంజిమెన్ ,గాడ్స్ గ్రేస్ మినిస్ట్రీస్, బెంగళూరు. ముఖ్య అతిథి: ప్రాఫెటస్. ఎస్తేర్ దేవునికి ఎలా సేవపై మాట్లాడారు. కొందరు దేవుని పిలుపు అందుకుని చేస్తున్నారు, కొందరు దేవుని పిలుపు లేకున్నా సేవ చేస్తున్నారని, మరి కొందరు దేవుని సేవ చేసే అర్హత లేకుండా సేవ చేస్తున్నారన్నారు. దేవుని ఆరాధించాలని,దేవుని ఆరాధించుటకే ఆయన మానవజాతిని తయారు చేసుకున్నాడని తెలిపారు. ఏసుక్రీస్తు ప్రభువు వారినిని వెంబడించిన వారందరిలో జక్కయ్య ఆరాధన దేవునికి నచ్చిన ఆరాధన అన్నారు. దేవునికి నచ్చిన, ఆయన చిత్త ప్రకారమైన ఆరాధన చేసేవారిలా అందరము ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు , జాయింట్ సెక్రెటరీ పాస్టర్ వి మనషే, సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్, ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. రూఫస్ కుమార్, పాస్టర్. శాంత వర్ధన్ , పాస్టర్. జహంగీర్ జాషువా ,నారా లోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు జే. ఆనంద్ రెడ్డి, పాల్గొన్నారు. అనంతరం ముఖ్య ప్రసంగీకులు రెవ. బెంజిమెన్ చేతుల మీదుగా పాస్టర్ శాంతవర్ధన్ వైద్య నిమిత్తం రూ. 30,000 పాస్టర్ చార్లెస్ నాయక్ కళ్యాణదుర్గం కుమారుని వైద్య నిమిత్తము రూపాయలు 5,600,పాస్టర్ దేవదానం వైద్య నిమిత్తము రూ.3000 ,అనంతపురం పాస్టర్స్ ఆర్థిక సహాయము 21 మందికి రూ.1000 చొప్పున అందజేశారు. అసోసియేషన్ విచ్చేసిన అతిథులను మూమెంటో, శాలువాతో సత్కరించారు. పాస్టర్ జి నవీన్ కుమార్ ప్రార్థన, అధ్యక్షులు పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు ఆశీర్వాద ప్రార్థనతో కార్యక్రమము ముగించారు. అనంతరం సభ్యులందరూ ప్రేమ విందులో పాల్గొన్నారు.

# నల్లమాడ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి : సిపిఎం



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** కరువు మండలాల జాబితా లో నల్లమాడ మండలం ను ప్రకటించకపోవడం శోచనీయమని సిపిఎం మండల నాయకులు విమర్శించారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రంగ నాయకులకు కరువు మండలంగా ప్రకటించాలని రైతులతో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా తీవ్ర వర్షాభావం కారణంగా రైతులు సాగుచేసిన పంటలకు పెట్టిన పెట్టుబడులు సైతం దక్కకపోగా బతుకుతెరువు కోసం బెంగళూరు, తిరుపతి, హైదరాబాద్, చెన్నై నగరాలకు వలసలు వెళ్లి జీవనం సాగిస్తున్నారన్నారు. నల్లమాడ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గోవిందు, గంగులప్ప, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు : ఎస్పీ

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ వి రత్న మాట్లాడుతూ, జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా, నిల్వ, బ్లాక్ మార్కెటింగ్ పై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇసుక అక్రమ రవాణాను నియంత్రించేందుకు రోజువారీగా కేసులు నమోదు చేయడం జరుగుతోందని వెల్లడించారు. ఎన్ఫోర్స్మెంట్ మరింత బలోపేతం చేస్తామని, అక్రమ కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగుతుందని చెప్పారు. మండల స్థాయిలో ఎస్‌హెచ్ఓ, తహసీల్దార్ లు సమన్వయంతో పనిచేస్తున్నారని, ఎలాంటి సమాచారం అందినా తక్షణమే చర్యలు తీసుకునేలా జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు ఎక్కడైనా అక్రమ ఇసుక తవ్వకాలు లేదా రవాణా జరుగుతున్నట్టు గుర్తిస్తే వెంటనే డయల్ 100 లేదా 102కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, అన్ని ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇసుక డెలివరీని అడ్రస్ ఆధారంగా నిశితంగా మానిటర్ చేస్తామని, రిజిస్ట్రేషన్ లేకుండా, బ్యానర్ లేకుండా లేదా జీపీఎస్ లేకుండా రవాణా చేసే వాహనాలను బ్లాక్ లిస్ట్ లో ఉంచి పునరావృతం కాకుండా చూస్తామని పేర్కొన్నారు. అలాగే వాహనాలపై స్టిక్కర్లు, క్యూఆర్ కోడ్ వంటి ట్రాకింగ్ వ్యవస్థలను



అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో ఆర్టీవో కరుణ సాగర్ రెడ్డి, జల వనరుల శాఖ అధికారి మల్లికార్జునయ్య, ధర్మవరం ఆర్డీవో మహేష్, పర్యావరణ అధికారి, పోలీసు సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. వారు ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు తమదైన పాత్ర పోషిస్తున్నారని, ప్రజల భాగస్వామ్యంతో ఈ చర్యలు మరింత సమర్థవంతంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. ఇక స్థానిక ప్రజలు కూడా ఈ కార్యాచరణలో భాగస్వామ్యంగా ఉండాలని, ఎక్కడైనా అక్రమ కార్యకలాపాలు జరిగితే వెంటనే అధికారులకు తెలియజేయాలని ఎస్పీ వి రత్న సూచించారు.

# 104 సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

**నల్లమాడ, మేజర్ న్యూస్:** 104 సంస్థలో పని చేసే సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం నాల్గవ రోజు ఫ్యామి లీ డాక్టర్ ప్రోగ్రాం, నోడల్ ఆఫీసర్ కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ మూడు నెలలుగా వేతనాలు మంజూరు కాకపోవడం చేత ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. 104 సేవలు ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కేవలం 50వేల రూపాయలు ఖర్చుతో నిర్వహించి ప్రజాధనం వృధా కాకుండా చూడాలని ఉద్దేశంతో 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్, డి.ఈ.ఓ కు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి. యఫ్ తిరిగి చెల్లించాలని కోరారు. 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చేయాలని, డి. యస్సి ద్వారా నియమితులు అయిన సీనియర్ డ్రైవర్లను కాంట్రాక్టు పద్ధతిలో నియమించుకోవాలని ఉద్యోగులకు ఇన్సూ రెన్స్ క్లైమ్ చేయాలని, ఉద్యోగులకు యాజమాన్యం నుంచి రావాల్సిన ఇతర బకాయిలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.ఈ



కార్యక్రమం లో సత్య సాయి జిల్లా 104 సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ బాబు, డ్రైవర్లు నరేష్, డి.ఇ.ఓ లక్ష్మిపతి, అబ్దుల్, నరసింహులు, బాబా బుడెన్, పీజీ. సాయి కుమార్, అక్కులప్ప తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటికకు వెళ్లే దారిలో అడ్డుగా ఉన్న కంప చెట్లను తొలగించండి

యాడికి, మేజర్ న్యూస్ : సి లక్ష్మింపల్లి గ్రామంలో మాతాకుల పెద్దక్క మంగళవారం రాత్రి మృతి చెందింది. ఈమె మృతదేహానికి పూడ్చుటకు స్మశానవాటికకు తీసుకువెళ్లు దారిలో కంప చెట్లు అడ్డుగా ఉన్నాయని కొందరు షెడ్యూల్ కులాల వారు ఆందోళన చేయడం జరిగింది. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న డిప్యూటీ తహశీల్దార్, యస్.ఐ, ఆర్.ఐ, విఆర్వో లు సదరు స్థలాన్ని తనిఖీ చేసి ఎన్ఆర్ఇజిఎస్ క్రింద కంప చెట్లు తొలగిస్తామని హామీ ఇవ్వడంతో సదరు మృతదేహమును పూడ్చుడం జరిగింది.



## 8 నుంచి ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రామసభలు

నల్లమాడ,మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార గ్రామ సభలను ఈనెల 8 నుంచి 27వ తేదీ వరకు మండలంలో నిర్వహించనున్నట్లు తహసిల్దార్ రంగ నాయకులు తెలిపారు. ఈ గ్రామ సభలో భూ సమస్యలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయా గ్రామసభలలో వినతులు స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. సాధ్యమైనంతవరకు గ్రామసభలలో వచ్చిన వినతులను అక్కడికక్కడనే పరిష్కారం అయ్యే విధంగా అధికారుల సమక్షంలో చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. 8న చారుపల్లి, 12 వేల్ల మద్ది, 13న వంకర కుంట ,14 న రెడ్డిపల్లి, 15న పాత బత్తలపల్లి, 19న నల్లమాడ అన్ని సచివాలయాలు, 20 న గోపేపల్లి, 21న కురుమాల, 26న పులగం పల్లి, 27న దొ దొన్నికోట గ్రామాలలో ప్రత్యేక గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా గ్రామాలలో ప్రజలు పాల్గొని తమ సమస్యలు విన్నవించుకోవచ్చని వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ రంగనాయకులు కోరారు.

## రేపు మున్సిపల్ కార్యాలయంలో వ్యాపారస్తుల సమావేశం

తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రేపు( శుక్రవారం) ఉదయం 11గం లకు వ్యాపారస్తుల సమావేశం ఉండునట్లు మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సమావేశానికి పట్టణంలోని తోపుడు బండ్ల వ్యాపారస్తులు, జొన్న రొట్టెల వ్యాపారం చేసుకునేవారు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు.